
News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in :
www.cknewstv.in

# CK NEWS
చంద్రకాంత్
తెలుగు దినపత్రిక

Website
cknewstv.in

సంపుటి : 03 | సంచిక :274 | ఖమ్మం | శుక్రవారం నవంబర్ 14, 2025 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad




## ఉదయం 11 కల్లా
# రిజల్ట్



| జూబ్లీహిల్స్ బైపోల్–2025 | |
|---|---|
| మొత్తం ఓట్లు | 4,01,365 |
| పోలైన ఓట్లు | 1,94,621 |
| అభ్యర్థుల సంఖ్య | 58 |

## 10 రౌండ్లు.. 42 టేబుళ్లు

### 8 గంటలకు ఓట్ల లెక్కింపు ప్రారంభం

- యూసుఫ్ గూడా కోట్ల విజయభాస్కర్ రెడ్డి స్టేడియంలో ఏర్పాట్లు పూర్తి
- కౌంటింగ్ విధుల్లో 186 మంది సిబ్బంది
- లెక్కింపు కేంద్రం వద్ద 250 మంది పోలీసులతో బందోబస్తు
- ఫలితాలు ఈసీ వెబ్ సైట్ లో ఎప్పటికప్పుడు అప్డేట్

హైదరాబాద్: హోరాహోరీగా సాగిన జూబ్లీహిల్స్ శాసన సభ స్థానం ఉప ఎన్నిక ఫలితం మరికొద్ది గంటల్లో తేలిపోనుంది. ఉదయం 8 గంటలకు యూసూఫ్ గూడలోని కోట్ల విజయభాస్కర్ రెడ్డి స్టేడియంలో ఓట్ల లెక్కింపు మొదలవుతుంది. ఉదయం 11 గంటల కల్లా ఫలితం వెల్లడయ్యే అవకాశం ఉంది. ఓట్ల లెక్కింపు కోసం 42 టేబుళ్లను ఏర్పాటు చేశారు. 10 రౌండ్లలో ఓట్ల లెక్కింపు ప్రక్రియ కొనసాగుతుంది. మొదటిగా పోస్టల్ బ్యాలెట్ ఓట్లను లెక్కిస్తారు.

వివరాలు 2లో..

### పుణేలో కంటైనర్లు ఢీకొని భారీగా మంటలు.. మధ్యలో చిక్కుకుపోయిన కారు...
# 8 మంది మృతి!



- పుణే-బెంగళూరు జాతీయ రహదారిలోని నవలే వంతెన సమీపంలో ప్రమాదం
- క్షతగాత్రులను చికిత్స నిమిత్తం ఆసుపత్రులకు తరలింపు
- కంటైనర్ అతివేగం, బ్రేక్ ఫెయిల్ కావడమే ప్రమాదానికి కారణం

వివరాలు 2లో..

## కొండా సురేఖపై కేసు ఉపసంహరించుకున్న నాగార్జున



వివరాలు 2లో..

- మంత్రిపై పరువు నష్టం కేసును ఉపసంహరించుకున్నట్లు నాగార్జున వెల్లడి
- గతంలో నాగార్జున కుటుంబంపై కొండా సురేఖ వ్యాఖ్యలు
- మొన్న క్షమాపణలు చెబుతూ 'ఎక్స్' వేదికగా ట్వీట్

### ప్రపంచ పెట్టుబడుల గమ్యస్థానం
# హైదరాబాద్

- చైనా ప్లస్ వన్ మోడల్ కు సమాధానమవుతం
- యూఎస్ఐఎస్పీఎఫ్ సదస్సులో సీఎం రేవంత్
- రేవంత్ విజన్ 2047 పై టెక్ దిగ్గజాల ప్రశంసలు
- తెలంగాణ గ్లోబల్ సమ్మిట్ కు వస్తామన్న టెక్ దిగ్గజాలు




భారత్‌లో పెట్టుబడులు పెట్టాలనుకునే ప్రపంచ పారిశ్రామికవేత్తలకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గట్టి భరోసా ఇచ్చారు. అంతర్జాతీయ స్థాయి మౌలిక వసతులు, భద్రత, భౌగోళికంగా కేంద్ర స్థానంలో ఉన్న హైదరాబాద్ నగరం పెట్టుబడులకు అత్యుత్తమ గమ్యస్థానమని ఆయన స్పష్టం చేశారు. ఢిల్లీలో జరిగిన అమెరికా–భారత్ వ్యూహాత్మక భాగస్వామ్య సదస్సులో (%ఖూ×ఖ్రాఖీ%) పాల్గొన్న సీఎం, 'తెలంగాణ రైజింగ్ 2047' విజన్‌ను ఆవిష్కరించి, రాష్ట్రంలోని అవకాశాలను వివరించారు.దేశంలోనే అత్యధిక యువత, వేగవంతమైన వృద్ధి రేటుతో తెలంగాణ దూసుకుపోతోందని రేవంత్ రెడ్డి తెలిపారు. గత 35 ఏళ్లుగా కాంగ్రెస్‌తో సహా ఏ పార్టీ అధికారంలో ఉన్నా, పెట్టుబడులకు, పెట్టుబడిదారులకు సంపూర్ణ మద్దతు ఇచ్చిందని, ఈ విషయంలో రాష్ట్రంలో రాజకీయ స్థిరత్వం ఉందని ఆయన గుర్తుచేశారు. అందుకే భారత్‌లో పెట్టుబడులకు హైదరాబాద్‌ను ముఖద్వారంగా చూడాలని ఆయన పారిశ్రామికవేత్తలను ఆహ్వానించారు.మహిళా సాధికారత, నాణ్యమైన విద్య, యువతకు నైపుణ్య శిక్షణ, అత్యున్నత జీవన ప్రమాణాలతో హైదరాబాద్‌ను అంతర్జాతీయ నగరంగా తీర్చిదిద్దడమే తన ప్రథమ ప్రాధాన్యత అని సీఎం వివరించారు. ప్రభుత్వం చేపడుతున్న పలు కీలక ప్రాజెక్టుల గురించి ఆయన ప్రస్తావించారు. 30 వేల ఎకరాల్లో నిర్మించతలపెట్టిన 'భారత్ ఫ్యూచర్ సిటీ' దేశంలోనే ఒక నూతన నగరంగా నిలుస్తుందన్నారు. మూసీ నది పునరుజ్జీవనం పూర్తయితే లండన్, దుబాయ్, టోక్యో నగరాల తరహాలో హైదరాబాద్‌లో నైట్ ఎకానమీ కొత్త రూపు సంతరించుకుంటుందని తెలిపారు. డ్రై పోర్ట్, మెట్రో విస్తరణ, రీజినల్ రింగ్ రోడ్ వంటి

వివరాలు 2లో..

## ప్రతి పైసా ప్రజావసరాలకే




ప్రజల సొమ్మును దోపిడీకి గురి కానివ్వమని, ప్రతి పైసా వారి అవసరాలకే ఖర్చు చేస్తామని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. మహిళలు ఆత్మగౌరవంతో బతకాలనే ఉద్దేశంతో వడ్డీలేని రుణాలు అందిస్తున్నామని, ఐదు సంవత్సరాల్లో కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా మారుస్తామని పేర్కొన్నారు.

వివరాలు 2లో..



# టార్గెట్ డిసెంబర్ 6

## 6 చోట్ల పేలుళ్లకు కుట్ర..

### కదులుతున్న ఎర్రకోట బాంబు పేలుడు డొంక...

- బాబ్రీ మసీద్ కూల్చివేతపై బద్లాకు జైషే ప్లాన్
- ఢిల్లీ లక్ష్యంగా టెర్రరిస్ట్ మాడ్యూల్ బిగ్ స్కెచ్
- ఐదు దశల్లో కార్యాచరణ అమలుకు ప్లాన్
- నుహ్, గురుగ్రామ్ నుంచి కెమికల్స్ పర్చేజ్


ఢిల్లీ: బాబ్రీ మసీదు కూల్చివేతకు ప్రతీకారం తీర్చుకోవడమే లక్ష్యంగా బిగ్ స్కెచ్ వేసినట్టు తెలుస్తోంది. ఢిల్లీ ఎర్రకోట బాంబు పేలుళ్ల కేసు విచారిస్తున్న దర్యాప్తు సంస్థ విచారణలో కీలక అంశాలు వెలుగు చూశాయి. బాబ్రీ మసీదు విధ్వంసం జరిగిన డిసెంబర్ 6 న ఢిల్లీ ఎన్‌సీఆర్ ప్రాంతంలో ఆరు చోట్ల ఒకేసారి సీరియల్ బ్లాస్టులు జరపాలని జైష్ –,-మహ్మద్ ఉగ్ర మాడ్యూల్ పథకం వేసినట్టు తేలింది. విచారణలో అరెస్టైన నిందితులు బాబ్రీ మసీదు కూల్చివేతకు ప్రతీకారం తీర్చుకోవడమే తమ లక్ష్యమని స్పష్టంగా ఒప్పుకున్నారని ఉన్నత స్థాయి

వివరాలు 2లో..

### తెలంగాణను వణికిస్తున్న
# చలి పులి..

## 8.2 డిగ్రీలకు పడిపోయిన ఉష్ణోగ్రతలు

- చలికి గజగజ వణుకుతున్న ఉమ్మడి ఆదిలాబాద్
- తిర్యాణిలో 8.2 డిగ్రీలకు పడిపోయిన ఉష్ణోగ్రత
- రాష్ట్రంలోని 29 జిల్లాల్లో పెరిగిన చలి తీవ్రత
- రానున్న మూడు రోజుల్లో మరింత పెరగనున్న చలి
- సాధారణం కంటే 3 నుంచి 4 డిగ్రీలు తగ్గే అవకాశం
- పలు జిల్లాలకు వాతావరణ శాఖ హెచ్చరిక



వివరాలు 2లో..

## బీసీ రిజర్వేషన్లపై పెదవి విప్పరేం?

### భాజపా ఎంపీలకు మహేశ్‌కుమార్ గౌడ్ సూటి ప్రశ్న



'బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలనే ఉద్దేశంతో తెలంగాణ ప్రభుత్వం రెండు బిల్లులను అసెంబ్లీలో ఆమోదించింది. కేంద్రంలోని భాజపా ప్రభుత్వం వాటిని అడ్డుకుంటోంది. అయినా రాష్ట్రానికి చెందిన ఎంపీలు కిషన్‌రెడ్డి, బండి సంజయ్,

వివరాలు 2లో..

# ఫ్యూచర్ సిటీలో బస్ టెర్మినల్‌పై అధ్యయనం

### డిసెంబరు నాటికి సూపర్‌వైజర్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్
### ఆర్టీసీపై సమీక్షలో మంత్రి పొన్నం



: ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆలోచనలకు అనుగుణంగా ఫ్యూచర్‌సిటీలో బస్‌టెర్మినల్ ఏర్పాటుపై అధ్యయనం చేయాలని రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆర్టీసీ అధికారుల్ని ఆదేశించారు. మహిళా సంఘాల ద్వారా ఆర్టీసీ 150 బస్సులు నడిపిస్తుండగా, ఒప్పందం మేరకు మరో 450 బస్సులను తీసుకోవాలని స్పష్టం చేశారు. మంత్రి గురువారమిక్కడ సచివాలయంలో ఆర్టీసీపై సమీక్షించారు. రవాణాశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్‌రాజ్, ఆర్టీసీ ఎండీ నాగిరెడ్డి సహా ఉన్నతాధికారులు హాజరయ్యారు. రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీసీ కండక్టర్‌లు, డ్రైవర్లు ఇతర ఉద్యోగులతో త్వరలో జూమ్ సమావేశం

వివరాలు 2లో..

# జూబ్లీహిల్స్ బైపోల్: కౌంటింగ్ కు ఏర్పాట్లు పూర్తి.. ఉదయం 11 కల్లా రిజల్ట్

- మొదటి పేజి తరువాయి

ఈ సెగ్మెంట్ పరిధిలో 105 పోస్టల్ బ్యాలెట్ ఓట్లు నమోదయ్యాయి. షేక్ పేట డివిజన్ ఈవీఎం ఓట్లను మొదట లెక్కించనున్నారు. కౌంటింగ్ కు సంబంధించిన ఏర్పాట్లను రిటర్నింగ్ అధికారి ఆర్వీ కర్ణన్ ఇవాళ పరిశీలించారు. ఓట్ల లెక్కింపు విధుల్లో 186 మంది సిబ్బంది పాల్గొంటారు. లెక్కింపు కేంద్రం వద్ద 250 మంది పోలీసులతో భద్రతను ఏర్పాటు చేయనున్నారు. ఆ పరిసరాల్లో 144వ సెక్షన్ అమల్లో ఉంటుంది.

**ఏజెంట్లను, అభ్యర్థులను అనుమతిస్తం**

ఓట్ల లెక్కింపు కేంద్రంలోకి కేవలం కౌంటింగ్ ఏజెంట్ల, అభ్యర్థులను మాత్రమే అనుమతిస్తామని జూబ్లీహిల్స్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఆర్వీ కర్ణన్ తెలిపారు. మొత్తం 58 మంది అభ్యర్థులు బరిలో నిలిచినందున , 186 మంది కౌంటింగ్ సిబ్బంది విధుల్లో ఉంటారన్నారు. ఇందుకోసం ఎన్నికల కమిషన్ నుంచి ప్రత్యేక అనుమతి పొందినట్టు చెప్పారు. ఉదయం 8 గంటలకు పోస్టల్ బ్యాలెట్‌తో ఓట్ల లెక్కింపు ప్రారంభమవుతుందని చెప్పారు. 407 పోలింగ్ కేంద్రాలకు సంబంధించిన ఓట్లు లెక్కిస్తామన్నారు. ఫలితాలను ఎప్పటికప్పుడు ఈసీ వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేస్తాం. మీడియాకు ప్రత్యేకంగా ఎల్‌ఈడీ స్క్రీన్ ఏర్పాటు చేసి ఫలితాలను వెల్లడిస్తామని చెప్పారు. జాయింట్ సీపీ తఫ్సీర్ ఇక్బాల్ మాట్లాడుతూ.. 15 ప్లాటూన్ల సిబ్బందిని రప్పిస్తున్నామన్నారు. 250 మంది పోలీసులు విధుల్లో ఉంటారని వివరించారు.

# టార్గెట్ డిసెంబర్ 6.. 6 చోట్ల పేలుళ్లకు కుట్ర.. కదులుతున్న ఎర్రకోట బాంబు పేలుడు డొంక...

గూఢచార వర్గాలు వెల్లడించాయి. వాళ్ల ప్రణాళిక ఐదు దశల్లో సాగింది. మొదట జైష్%-%ఇ%-%మహ్మద్, అంసార్ గజ్వాత్%-%ఉల్%-%హింద్ అనుబంధ మాడ్యూల్‌ను ఏర్పాటు చేశారు. ఆ తరువాత హర్యానాలోని నుహ్, గురుగ్రామ్ ప్రాంతాల నుంచి ఐఈడీల తయారీకి అవసరమైన రసాయనాలు, అమ్మోనియం నైట్రేట్, ఆయుధాలు సేకరించారు. మూడో దశలో ప్రాణాంతక కెమికల్ బాంబులు తయారు చేసి, లక్ష్య ప్రదేశాలను గుర్తించడం కూడా పూర్తయింది. నాలుగో దశలో సిద్ధమైన బాంబులను సభ్యులకు పంచి రహస్యంగా తరలించారు. చివరి దశలో డిసెంబర్ 6న ఢిల్లీ పరిధిలోని ఆరు నుంచి ఏడు ప్రదేశాల్లో ఒకేసారి పేలుళ్లు చేయాలని యోచించారు. అధికారుల ప్రకారం, మొదట ఈ దాడి ఆగస్టులో జరగాల్సి ఉన్నా, ఆపరేషనల్ లోపాలతో వాయిదా వేసి డిసెంబర్ 6నకి నిర్ణయించారు. 1992లో బాబ్రీ మసీదు కూల్చివేత తర్వాత జైష్ నాయకుడు మసూద్ అజర్ పలు సందర్భాల్లో అయోధ్యపై దాడులు చేస్తామని ప్రకటించిన సంగతి తెలిసిందే. ఉగ్ర మాడ్యూల్ రాజధానిపై పెద్ద ఎత్తున దాడి చేయాలనే ప్రణాళికతో పని చేస్తోంది. స్వాధీనం చేసిన పేలుడు పదార్థాలు, ఆయుధాలు ఆ దాడులకే సిద్ధం చేశారని తేలింది. సహచరులు అరెస్టయిన వార్త తెలిసిన తర్వాత భయంతో డాక్టర్ ఉమర్ తన కారులో ఉన్న బాంబును తానే పేల్చడంతో ఈ ఎర్రకోట పేలుడు జరిగినట్టు విచారణ తేల్చింది.

**ప్రయాగ్ రాజ్, అయోధ్య కూడా**

అయోధ్య, ప్రయాగ్‌రాజ్ ను కూడా ఉగ్రవాదులు లక్ష్యంగా పెట్టుకున్నట్టు తెలుస్తోంది. ఎక్కువగా ప్రాణనష్టం కలిగించేందుకు మరియు దేశవ్యాప్తంగా భయానక పరిస్థితులు సృష్టించేందుకు ఒకేసారి ఎక్కువ చోట్ల పేలుళ్లను కార్యరూపంలో పెట్టాలని వారు నిర్ణయించుకున్నట్టు సమాచారం. ఆయుధాలను, పేలుడు పదార్థాలను దాచడంతో పాటు రవాణాకు పాత, సెకండ్ హ్యాండ్ కార్లను కొనుగోలు చేసి ఉపయోగించాలనుకున్నారు. ఉదాహరణకు డ్రైవింగ్ లో ఉపయోగించిన ఐ20 కారుతో పాటు మరిన్ని వాహనాలను వారు సమకూర్చుకున్నట్టు సమాచారం.

**కుట్రల వేదిక 13వ నంబర్ గది**

హర్యానాలోని ఫరీదాబాద్‌లో గల అల్-ఫలా యూనివర్సిటీని ఎన్ఐఏ అధికారులు జల్లెడ పడుతున్నారు. ఇక్కడి మెడికల్ కాలేజీలోని బాయ్స్ హాస్టల్ ఉండే 17వ నంబరు భవనం వీరి ఉగ్ర కార్యకలాపాలకు కేంద్రంగా ఉన్నట్లు దర్యాప్తు అధికారులు గుర్తించారు. ఇందులో ముజమ్మిల్‌కు చెందిన 13వ నంబరు గదిలోనే ఉగ్ర కుట్రలకు పథక రచన చేసినట్లు దర్యాప్తులో వెల్లడైంది. యూనివర్సిటీ ల్యాబ్ నుంచి కొన్ని కెమికల్స్ తీసుకురావాలని ఉమర్, ముజమ్మిల్ ప్లాన్ చేసినట్లు తెలిసింది. ఈ గదిలో పోలీసులు సోదాలు జరిపి కొన్ని కెమికల్స్, డిజిటల్ పరికరాలు, పెన్‌డ్రైవ్‌లను స్వాధీనం చేసుకున్నారు.

# తెలంగాణను వణికిస్తున్న చలి పులి.. 8.2 డిగ్రీలకు పడిపోయిన ఉష్ణోగ్రతలు

తెలంగాణ రాష్ట్రం చలితో గజగజ వణికిపోతోంది. ముఖ్యంగా అడవుల జిల్లాగా పేరున్న ఉమ్మడి ఆదిలాబాద్‌పై చలి పంజా విసురుతోంది. రాష్ట్రంలోనే అత్యల్ప ఉష్ణోగ్రత కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని తిర్యాణి మండలంలో 8.2 డిగ్రీలుగా నమోదైంది. గత కొద్ది రోజులుగా రాష్ట్రవ్యాప్తంగా ఉష్ణోగ్రతలు గణనీయంగా పడిపోతుండటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. బుధవారం రాత్రి నుంచి గురువారం ఉదయం వరకు నమోదైన వివరాల ప్రకారం తిర్యాణి తర్వాత రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండలంలో 9.1 డిగ్రీలు, ఆదిలాబాద్ జిల్లా నేరడిగొండ మండలంలో 9.5 డిగ్రీల కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.

రాష్ట్రంలోని భద్రాద్రి కొత్తగూడెం, వనపర్తి, ఖమ్మం, జోగులాంబ గద్వాల జిల్లాలు మినహా మిగిలిన 29 జిల్లాల్లోనూ ఉష్ణోగ్రతలు 15 డిగ్రీల కంటే తక్కువకు పడిపోయాయి. దీంతో చలి తీవ్రత రాష్ట్రమంతటా అధికంగా ఉంది. ఈ నేపథ్యంలో వాతావరణ శాఖ కీలక హెచ్చరిక జారీ చేసింది. రానున్న మూడు రోజుల పాటు (శుక్ర, శని, ఆదివారాలు) రాష్ట్రంలో చలి ప్రభావం మరింత పెరగనుందని స్పష్టం చేసింది. కొన్ని జిల్లాల్లో సాధారణం

కంటే మూడు నుంచి నాలుగు డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు తగ్గే అవకాశం ఉందని తెలిపింది. ముఖ్యంగా ఆసిఫాబాద్, ఆదిలాబాద్, సంగారెడ్డి, మంచిర్యాల జిల్లాల్లో రాత్రిపూట ఉష్ణోగ్రతలు 10 డిగ్రీల కంటే కూడా తక్కువకు పడిపోయే సూచనలు ఉన్నాయని అధికారులు హెచ్చరించారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తున్నారు.

# ప్రపంచ పెట్టుబడుల గమ్యస్థానం హైదరాబాద్

- మొదటి పేజి తరువాయి

ప్రాజెక్టులతో పాటు 'చైనా ప్లస్ వన్' మోడల్‌కు ప్రపంచవ్యాప్త సమాధానం తెలంగాణనే అవుతుందని సీఎం ధీమా వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి కొన్ని ఆసక్తికరమైన ప్రతిపాదనలు చేశారు. హార్వర్డ్, స్టాన్‌ఫోర్డ్ వంటి ప్రఖ్యాత ఐవీ లీగ్ విశ్వవిద్యాలయాలు హైదరాబాద్‌లో తమ క్యాంపస్‌లు ఏర్పాటు చేస్తే, గ్లోబల్ సౌత్ దేశాల విద్యార్థులకు తక్కువ ఖర్చుతో నాణ్యమైన విద్య అందుబాటులోకి వస్తుందని అన్నారు. అదేవిధంగా, హైదరాబాద్‌లో రోడ్లకు నేతల పేర్లు పెట్టే సంప్రదాయాన్ని మార్చి, గూగుల్, మెటా, టీసీఎస్, ఇన్ఫోసిస్ వంటి గ్లోబల్ కంపెనీల పేర్లను పెడతామని ఆయన చేసిన ప్రకటన సదస్సులో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. సీఎం రేవంత్ రెడ్డి ప్రసంగానికి, ఆయన ఆవిష్కరించిన విజన్‌కు అంతర్జాతీయ వ్యాపార వర్గాల నుంచి విశేష స్పందన లభించింది. టెక్ దిగ్గజం, సిస్కో మాజీ సీఈఓ జాన్ చాంబర్స్ మాట్లాడుతూ, "ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజన్ చాలా సాహసోపేతంగా, స్పష్టంగా, సాధించగలిగేలా ఉంది. ఆయన చెప్పిన ప్రాజెక్టులు ఎంతో ప్రేరణ కలిగించాయి" అని ప్రశంసించారు. సీఎం ఆహ్వానం మేరకు డిసెంబర్ 8, 9 తేదీల్లో హైదరాబాద్‌లో జరిగే 'తెలంగాణ రైజింగ్' గ్లోబల్ సమ్మిట్‌కు అత్యధిక సభ్యులతో హాజరవుతామని, తెలంగాణ విజన్‌ను దగ్గరగా చూసేందుకు ఆసక్తిగా ఉన్నామని %ఖు×్రాఖీ% అధ్యక్షుడు డా. ముఖేష్ ఆఘి తెలిపారు.

# మచిలీపట్నం హత్య కేసు: 11 ఏళ్ల నాటి హత్య కేసులో ఏడుగురు దోషులకు యావజ్జీవం

**2013లో జరిగిన రామ్మోహనరావు హత్య కేసులో తుది తీర్పు**
**పాత కక్షల నేపథ్యంలోనే హత్య జరిగినట్లు నిర్ధారణ**
**ఒక్కో దోషికి రూ. 2 వేల చొప్పున జరిమానా విధింపు**
**విచారణ సమయంలోనే ఇద్దరు నిందితుల మృతి**

కృష్ణా జిల్లాలో 11 ఏళ్ల క్రితం జరిగిన ఓ హత్య కేసులో ఎట్టకేలకు తీర్పు వెలువడింది. పాత కక్షల నేపథ్యంలో ఒక వ్యక్తిని దారుణంగా హత్య చేసిన కేసులో ఏడుగురు నిందితులను దోషులుగా తేల్చిన కోర్టు, వారికి జీవిత ఖైదు విధిస్తూ గురువారం తీర్పు చెప్పింది. ఒక్కొక్కరికీ రూ. 2 వేల చొప్పున జరిమానా కూడా విధించింది. ఈ కేసుకు సంబంధించి జడ్జి జి. గోపి తుది తీర్పును వెల్లడించారు.

ప్రాసిక్యూషన్ అందించిన వివరాల ప్రకారం.. మచిలీపట్నం మండలం గొల్లగూడేనికి చెందిన కాగిత రామ్మోహనరావుకు, అదే గ్రామానికి చెందిన కొందరితో పాత గొడవలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో, 2013 ఫిబ్రవరి 28వ తేదీ రాత్రి రామ్మోహనరావు తన గడ్డివాము వద్ద ఒంటరిగా ఉన్నప్పుడు నిందితులు ఆయనపై దాడికి పాల్పడ్డారు. కత్తులు, కర్రలతో విచక్షణారహితంగా దాడి చేయడంతో ఆయన అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు మొత్తం తొమ్మిది మందిని నిందితులుగా చేర్చారు. సుదీర్ఘ కాలం పాటు సాగిన ఈ కేసు విచారణలో భాగంగా పోలీసులు కోర్టు ముందు సాక్ష్యాధారాలను ప్రవేశపెట్టారు. కేసు విచారణ జరుగుతున్న సమయంలోనే నిందితుల్లో ఒకరైన శౌంఠి వీరబాబు, మరొక నిందితుడైన కాగిత ఆంజనేయులు మరణించారు.

మిగిలిన ఏడుగురు నిందితులపై నేరం రుజువు కావడంతో న్యాయమూర్తి వారికి శిక్ష ఖరారు చేశారు. శౌంఠి పెదవైదేశ్వరరావు, బొర్రా శ్రీనివాసరావు, బొర్రా స్వయంకృష్ణ, కాగిత సోమయ్య, శౌంఠి వీరవెంకటేశ్వరరావు, శౌంఠి వీరాంజనేయులు, శౌంఠి ముసలయ్యలను దోషులుగా నిర్ధారించి జీవిత ఖైదు, జరిమానా విధిస్తూ తీర్పు ఇచ్చారు. దీంతో పుష్కర కాలం నాటి కేసులో మృతుడి కుటుంబానికి న్యాయం జరిగినట్లయింది.

## పుణేలో కంటైనర్లు ఢీకొని భారీగా మంటలు.. మధ్యలో చిక్కుకుపోయిన కారు... 8 మంది మృతి!

పుణే-బెంగళూరు జాతీయ రహదారిపై నవలే వంతెన సమీపంలో గురువారం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఎనిమిది మంది దుర్మరణం చెందగా, 20 మందికి పైగా తీవ్రంగా గాయపడ్డారు. రెండు కంటైనర్ లారీలు ఒకదానికొకటి ఢీకొనడంతో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. ఆ సమయంలో కంటైనర్ల మధ్యలో కారు చిక్కుకుపోవడంతో అందులో ప్రయాణిస్తున్న వారంతా సజీవదహనమయ్యారు. క్షతగాత్రులను వెంటనే సమీపంలోని ఆసుపత్రులకు తరలించి చికిత్స అందిస్తున్నారు. వారిలో పలువురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. సమాచారం అందుకున్న వెంటనే అగ్నిమాపక సిబ్బంది, పోలీసు బృందాలు సంఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టాయి. అగ్నిమాపక యంత్రాల ద్వారా మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. ఒక కంటైనర్ అతి వేగంగా వచ్చి పలు వాహనాలను ఢీకొంటూ ముందుకు దూసుకెళ్లి మరో కంటైనర్‌ను బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో మంటలు వ్యాపించాయని, అదే సమయంలో వాటి మధ్యలో చిక్కుకున్న కారు కూడా మంటల్లో కాలిపోయిందని పోలీసులు తెలిపారు. మృతులను గుర్తించేందుకు చర్యలు తీసుకుంటున్నామని, ప్రమాదానికి గల కారణాలపై దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు వెల్లడించారు. "సతారా నుంచి ముంబై వైపు వెళుతున్న ఒక కంటైనర్ ట్రక్ బ్రేక్ ఫెయిల్ అవ్వడం వల్ల అదుపు తప్పిందని తెలిసింది. ఆ ట్రక్ ఏడు నుంచి ఎనిమిది వాహనాలను ఢీకొట్టింది. చివరకి మరో పెద్ద కంటైనర్ ట్రక్కును బలంగా ఢీకొంది. ఒక కారు వాటి మధ్యలో చిక్కుకుని నుజ్జునుజ్జు అయింది... మంటల్లో కాలిపోయింది" అని సంఘటనా స్థలానికి చేరుకున్న ఒక పోలీసు అధికారి తెలిపారు. అతివేగం, బ్రేక్ ఫెయిల్ కావడమే ఈ ప్రమాదానికి ప్రధాన కారణమని ప్రాథమికంగా నిర్ధారించామని ఆయన పేర్కొన్నారు.

## కొండా సురేఖపై కేసు ఉపసంహరించుకున్న నాగార్జున

తెలంగాణ రాష్ట్ర మంత్రి కొండా సురేఖపై టాలీవుడ్ ప్రముఖ నటుడు అక్కినేని నాగార్జున క్రిమినల్ కేసును ఉపసంహరించుకున్నారు. మంత్రి తనకు, తన కుటుంబానికి క్షమాపణలు చెప్పినందున, ఆమెపై దాఖలు చేసిన పరువునష్టం దావాను ఉపసంహరించుకుంటున్నట్లు నాగార్జున తెలిపారు. గతంలో నాగార్జున కుటుంబంపై తాను చేసిన వ్యాఖ్యలకు చింతిస్తున్నానని మంత్రి కొండా సురేఖ నిన్న సామాజిక మాధ్యమం 'ఎక్స్' వేదికగా వెల్లడించారు. నాగార్జునను, ఆయన కుటుంబాన్ని ఇబ్బంది పెట్టాలని కానీ, వారి పరువు ప్రతిష్ఠలకు భంగం కలిగించాలని కానీ తన ఉద్దేశం కాదని ఆమె పేర్కొన్నారు. నాగార్జున కుటుంబంపై తాను చేసిన వ్యాఖ్యల్లో ఏదైనా పొరపాటు జరిగి ఉంటే అందుకు చింతిస్తున్నానని, తన వ్యాఖ్యలను ఉపసంహరించుకుంటున్నానని ఆమె తెలిపారు.

## బీసీ రిజర్వేషన్లపై పెదవి విప్పరేం?

- మొదటి పేజి తరువాయి

ధర్మపురి అర్వింద్‌లు ఎందుకు నోరు విప్పడం లేదు' అని టీపీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేశ్‌కుమార్ గౌడ్ ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుగా నియమితులైన బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి సన్మానసభ గురువారం నిజామాబాద్‌లో జరిగింది. మహేశ్‌కుమార్ గౌడ్ మాట్లాడుతూ బీసీలను ఏనాడూ పట్టించుకోని భాజపా నేతలు.. దేవుళ్ల పేరుతో ప్రజలను మోసం చేస్తున్నారని ఆరోపించారు. కార్యక్రమంలో మరో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, ఎమ్మెల్యే భూపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఫ్యూచర్ సిటీలో బస్ టెర్మినల్‌పై అధ్యయనం

- మొదటి పేజి తరువాయి

నిర్వహిస్తానని మంత్రి తెలిపారు. డిసెంబరు చివరిలోపు 84 ట్రాఫిక్ సూపర్‌వైజర్ ట్రైనీ, 114 సూపర్‌వైజర్ ట్రైనీ పోస్టులకు నోటిఫికేషన్ విడుదల కానుందని వెల్లడించారు. మహిళలు 237 కోట్ల ప్రయాణాలు చేయగా, ప్రభుత్వం ఇప్పటివరకు రూ.7,980 కోట్లు ఆర్టీసీకి చెల్లించిందన్నారు. ప్రస్తుతం నష్టాల్లో ఉన్న తాండూరు, వికారాబాద్ సహా పలు డిపోల్ని లాభాల బాట పట్టించడానికి ఆర్టీసీ ఎండీ ప్రత్యేక కమిటీ వేయాలని సూచించారు. హైదరాబాద్‌లో పెరుగుతున్న ప్రయాణికులకు, కాలనీలకు అనుగుణంగా బస్సుల సంఖ్య పెంచాలన్నారు. జేబీఎస్ మాదిరి ఆరాంఘర్‌లో అధునాతన బస్సు టెర్మినల్ నిర్మాణానికి పోలీస్ శాఖ భూమి బదలాయింపు ప్రక్రియను పూర్తిచేయాలని చెప్పారు. రవాణాశాఖ సీజ్ చేసిన వాహనాలను వేలం వేయాలన్నారు. మేడారం జాతరకు 3,800 బస్సులు నడపడానికి ప్రణాళిక రూపొందిస్తున్నట్లు అధికారులు మంత్రికి వివరించారు.

**ఏడు వేలకు ఉన్నది 2,800 బస్సులే: ఈయూ**

మంత్రి సమీక్షలో కార్మికుల సమస్యల్ని విస్మరించారని ఎంప్లాయీస్ యూనియన్ (ఈయూ) ఆక్షేపించింది. 'గ్రేటర్ హైదరాబాద్ జనాభాకు 7 వేల బస్సులు అవసరమైతే 2,800 బస్సులు నడుపుతున్నారు. సంస్థలో 16 వేల ఖాళీలు ఉంటే భర్తీ చేయడం లేదు' అని ఈయూ నేతలు బాబు, ఈదురు వెంకన్న ఓ ప్రకటనలో విమర్శించారు.

## ప్రతి పైసా ప్రజావసరాలకే

- మొదటి పేజి తరువాయి

ఖమ్మం జిల్లా మధిర నియోజకవర్గంలో 60 వేల మంది మహిళా సభ్యులుగా ఉన్న ఇందిరా డెయిరీ దేశానికే ఆదర్శంగా ఉండబోతోందని ఉద్ఘాటించారు. ముదిగొండ మండలం గంధసిరిలో రూ.2 కోట్ల వ్యయంతో కాకతీయుల కాలం నాటి శ్రీసుందర మౌళేశ్వరస్వామి దేవాలయ పునర్నిర్మాణానికి గురువారం భట్టి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. భారత రాష్ట్ర సమితి పదేళ్ల అధికారంలో ఉన్నా గ్రూపు-1, గ్రూపు-2 పరీక్షలు నిర్వహించలేకపోయిందని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే రెండేళ్లలో 70వేల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేశామన్నారు. రాష్ట్రంలో నాలుగున్నర లక్షల ఇళ్లు నిర్మిస్తున్నామని వివరించారు. లబ్ధిదారులు ఎంత వేగంగా నిర్మించుకుంటే అంతే వేగంగా బిల్లులు మంజూరు చేస్తామని చెప్పారు. మన బిడ్డల భవిష్యత్తును ఉన్నతంగా తీర్చిదిద్దేందుకు విద్యారంగ అభివృద్ధికి పెద్దఎత్తున నిధులు ఖర్చు చేస్తున్నామన్నారు. రైతుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని తొమ్మిది రోజుల్లోనే రూ. 9 వేల కోట్లు రైతు భరోసా కింద రైతుల ఖాతాల్లో ప్రభుత్వం జమ చేసిందని గుర్తు చేశారు. కార్యక్రమంలో కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, సీపీ సునీల్‌దత్, రాయల నాగేశ్వరరావు, కొండబాల కోటేశ్వరరావు, పువ్వాళ్ల దుర్గాప్రసాద్, రవీందర్‌రెడ్డి, తుపాకుల యలగొండస్వామి, సామినేని వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

## మర్రి గణేష్ నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత.

- ఆర్థిక సహాయ దాత తుమ్మల నరసయ్య సేవా సమితి అధ్యక్షులు కసిరబోయిన లింగయ్య యాదవ్.



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు నవంబరు 13.**
యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం పరిధిలోని అరూరు గ్రామంలో అరుర్ గ్రామానికి చెందిన మర్రి గణేష్ తల్లి అనారోగ్యం వలన మర్రి ఐలమ్మ నిన్న రాత్రి మరణించినారు.
వీరి యొక్క కుటుంబాని ఓదార్చినా యాదవ సంఘం అధ్యక్షులు మరియు తుమ్మల నర్సయ్య సేవా సమితి ఈఅధ్యక్షులు మరియు శ్రీ మత్స్యగిరి లక్ష్మీనరసింహస్వామి మాజీ డైరెక్టర్ కసిర బోయిన లింగయ్య యాదవ్ సొంత నిధులు =10000 పదివేల రూపాయలు ఆర్థిక సాయం చేసినారు.
ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఫోలేపాక చేమ్మయ్య యాదవ్ సంగం మాజీ అధ్యక్షులు మరియు అరూర్ సహకార బ్యాంకు డైరెక్టర్ ఆవుల స్వామి మాజీ వార్డు నెంబర్ ఈరట అర్జున్ కసిర బోయిన అంజయ్య మర్రి అంజయ్య పాక నరసింహ కసిరబోయిన నరసింహ జినుకల సాలయ్య జింకల మల్లేశం యాట రమేష్ తదితులు పాల్గొన్నారు.

## గుడిసె వాసులకు ఇండ్ల పట్టాలిచ్చి, ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలి. గుమ్మడి రాజుల రాములు




**సీకే న్యూస్ నవంబర్ 13 గురువారం హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం ప్రతినిధి కమలాకర్.** గుడిసె వాసులకు ఇండ్ల పట్టాలిచ్చి ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుమ్మడి రాజుల రాములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి వల్లెపు రమేష్ అధ్యక్షతన పక్క గృహాలు మంజూరు చేయాలని , తాసిల్దార్ కి వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గుమ్మడి రాజుల రాములు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు చిలుక రాఘవులు పాల్గొని మాట్లాడారు. మండలంలోని ముప్పారం గ్రామంలో సర్వే నెంబర్ 585 లో గల 5 ఎకరాలు 20 గుంటల భూమిలో గత మూడు సంవత్సరాలుగా నిరుపేదలైన ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలకు చెందిన 250 మంది నివాసముంటున్నారని అన్నారు. ఈ నిరుపేదలైన వారికి ఇండ్ల పట్టాలిచ్చి,పక్కా గృహాలు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదలపక్షంగా నిలబడలని, లేదంటే ఉద్యమాలు ఉధృతం చేస్తామని ఈ సందర్భంగా హెచ్చరించారు. అనంతరం మెమోరండాన్ని తాసిల్దార్ సదానందంకి అందించారు. ఈ సందర్భంగా ఆయన సానుకూలంగా స్పందించి, అక్కడున్న భూమిని సర్వే చేయించి నివేదికను పై ఉన్నతాధికారులకు చేరవేస్తానని ఈ సందర్భంగా చెప్పారు.
కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యురాలు వేలు రజిత, వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షురాలు ఎస్ కమిటీ సభ్యులు లావణ్య, పప్పీ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ ప్రాంత క్రికెటర్లను ప్రోత్సహించడమే టీసిఏ ప్రధాన లక్ష్యం

- తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో తెలంగాణ గోల్డ్ కప్ టోర్నమెంట్
- టి సి ఏ ఖమ్మం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ ప్రదీప్ కుమార్ వీరేష్ గౌడ్
- గోల్డ్ కప్ జోనల్ టీం సెలక్షన్ కు షెడ్యూల్ ప్రకటించిన డాక్టర్ ప్రదీప్ కుమార్
- హెచ్సీఏ అక్రమాల పరంపరను విమర్శించిన టి సి ఏ ఖమ్మం జిల్లా బాధ్యులు
- ఐదు జోన్ల నుండి 30 జట్ల ఎంపికకు రంగం సిద్ధం
- మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించిన టిసిఏ బాధ్యులు



**సికే న్యూస్ ఖమ్మం ప్రతినిధి నవంబర్ 14 :** తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో త్వరలో జరగబోయే తెలంగాణ గోల్డ్ కప్ క్రికెట్ టోర్నమెంట్ కు ముందస్తుగా ఐదు జోన్లలో ఒక్కో జోన్ నుంచి ఐదు జట్లను ఎంపిక చేసేందుకు ఈనెల 18వ తేదీ నుంచి ఆయా జోన్లలో ఓపెన్ సెలక్షన్స్ జరుగుతాయని టి సి ఏ ఖమ్మం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ కూరపాటి ప్రదీప్ కుమార్ వీరేష్ గౌడ్ తెలిపారు గురువారం ఖమ్మం లోని సీక్వెల్ రిసార్ట్స్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఈస్ట్ జోన్ పరిధిలోకి వచ్చే ఖమ్మం భద్రాది కొత్తగూడెం సూర్యాపేట కోదాడ మహబూబాబాద్ వరంగల్ భూపాల్ పల్లి ములుగు పరకాల హనుమకొండ స్టేషన్ ఘన్పూర్ జిల్లాల నుండి ఆరు క్రికెట్ జట్లను సెలక్షన్ చేసి ఫైనల్ టోర్నమెంట్ కు పంపిస్తామన్నారు నవంబర్ 18 వ తేదీ నుంచి ఖమ్మం జిల్లా వేపకుంట్ల గ్రామంలోని ఎస్ ఎస్ క్రికెట్ గ్రౌండ్ లో ఉదయం 9 గంటల నుండి ఓపెన్ సెలక్షన్ నిర్వహిస్తామని వారు తెలిపారు క్రికెట్ పోటీల్లో సెలక్షన్ కు వచ్చే అభ్యర్థులు తమ డేటాఫ్ బర్త్ తో ఉన్న ఆధార్ కార్డు గాని పుట్టిన తేదీని ధ్రువీకరించే పాన్ కార్డు పదో తరగతి మెమో ఏదో ఒకటి తీసుకొని రావాలని డాక్టర్ ప్రదీప్ కుమార్ కోరారు తెలంగాణ గోల్డ్ కప్ కు సంబంధించి ఫైనల్ షెడ్యూల్లో నవంబర్ చివరి వారంలో విడుదల చేస్తామని డాక్టర్ ప్రదీప్ కుమార్ తెలిపారు ఈస్ట్ వెస్ట్ నార్త్ సౌత్ సెంట్రల్ జోన్లు కలుపుకొని మొత్తం ఐదు జోన్ల నుంచి ఒక్కోజోన్ తరఫున ఆరు జట్లను ఎంపిక చేసి మొత్తం 30 జట్లతో కలిపి గోల్డ్ కప్ టోర్నమెంటుకు ఆడేలా ఎంపిక చేస్తున్నామన్నారు క్రికెట్ సెలక్షన్కు వచ్చేవారుక్రికెట్ సెలక్షన్కు వచ్చేవారు ఏమైనా సందేహాలు ఉంటే 9848882551, 7989134190 నంబర్లకు ఫోన్ చేసి ఎంట్రీలను నమోదు చేసుకోవాలని సూచించారు ఈస్ట్ జోన్ తరఫున ఖమ్మం జిల్లాలో జరిగే క్రికెట్ జట్టు ఎంపిక సంబంధించి ఆసక్తి ఉన్నవారు నేరుగా ఓపెన్ సెలక్షన్ లో పాల్గొనాలని వారు పిలుపునిచ్చారు.

**గ్రామీణ ప్రాంత క్రికెటర్లకు పెద్దపీట వెయ్యడమే టిసిఏ లక్ష్యం...**
2025 తెలంగాణ గోల్డ్ కప్ ప్రతిష్టాత్మకంగా తెలంగాణ రాష్ట్రంలోనే అన్ని జిల్లాలు అన్ని మండలాలను కలుపుకొని ఒక రూరల్ క్రికెట్ ని డెవలప్ చేయడం చేయాలనే ఉద్దేశంతో తెలంగాణ గోల్డ్ కప్ 2025
నిర్వహిస్తున్నామని డాక్టర్ ప్రదీప్ కుమార్ తెలిపారు.
కానీ హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ గతంలో దుర్వినియోగం పాల్పడి చేసిన తప్పులన్నీ కూడా రుజువై ఈరోజు హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ బాధ్యులు అందరూ కూడా జైల్లో ఉన్నారని వారు తెలిపారు. హెచ్ సి ఏ చేసిన అవినీతి మనందరికీ తెలిసిందే అని అని తెలిపారు. ఈ క్రమంలో తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ ఒక కొత్త ఫామ్ తీసుకుని నిజాయితీగా నిక్కచ్చిగా పనిచేద్దామని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రతి గ్రామంలో ప్రతి మండలంలో ప్రతి జిల్లాలో క్రికెట్ ని అభివృద్ధి చేయాలనేది తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ లక్ష్యం అన్నారు. తెలంగాణ గోల్డ్ కప్ నవంబర్ ఆఖరివారం నుంచి డిసెంబర్ వరకు ఉంటుందన్నారు. ఖమ్మం జిల్లా క్రికెటర్లకు మొండి చేయి చూపిన హెచ్ సి ఏ గత 30, 35 సంవత్స రాలుగా జిల్లా క్రికెట్ దుస్థితి ఏంటి అనేది మనందరం కూడా చూసాము.. ఇందులో చాలామంది క్రికెట్ కోసం వాళ్ళ జీవితాల్ని కూడా త్యాగాలు చేసి అటు ఇటు గాని సిచువేషన్ లో ఉన్నారు... టాలెంట్ ని డెవలప్ చేయాలంటే వాళ్ళ టాలెంట్ బయటకు తీసుకురావాలని డా. ప్రదీప్ కుమార్ తెలిపారు. ఖమ్మం జిల్లా క్రికెట్ కి ఒక మంచి పేరు తీసుకురావాలి అనే ఒకే ఒక్క ఉద్దేశం తో కమిటీ ఫామ్ చేయడం జరిగింది. ఇంతకుముందు ఎప్పుడు లేని విధంగా ఈ సెలక్షన్స్ ఉండబోతోందని వారు తెలిపారు.

**హెచ్ సి ఏ అక్రమాల పుట్ట... నరాల నరేష్ మోహన్ నాయుడు**
హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ క్రికెటర్ల పాలిట చీడపురుగుల మారిందని ఎన్నో ఆశలతో క్రికెట్ కోసం త్యాగం చేసిన వారికి అన్యాయం చేసిందని తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు నరాల నరేష్ మోహన్ నాయుడు అన్నారు.
తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ కు పోటీగా వచ్చినటువంటి వ్యవస్థ కాదు.. 1986 లోనే పాలవాయి గోవర్ధన్ రెడ్డి గారు తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ స్థాపించడం జరిగిందని నరేష్ మోహన్ తెలిపారు. 2014లోనే బీసీసీ ఆమోదంతో ఇది ముందుకెళ్ళింది మీకు తెలిసి చేస్తున్నటువంటి అన్యాయాలు అక్రమాలు అరాచకాలు దృష్టిలో ఉంచుకొని తెలంగాణ గ్రామీణ క్రీడాభివృద్ధి కోసం ప్రతి జిల్లాలో కూడా తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ తరపున కమిటీ వేసి ఆ కమిటీ ద్వారా సెలక్షన్ చేయాలని ఒక ఉద్దేశాన్ని ముందుకు తీసుకు వచ్చినట్టు తెలిపారు. ప్రతి సంవత్సరం వచ్చినటువంటి 30 లక్షల రూపాయల్లో సదుపాయాలు కాకుండా ఈ డబ్బులు దుర్వినియోగం చేసి ఎంతోమంది క్రీడాకారుల భవిష్యత్తుని నాశనం చేసిన ఘనత ఖమ్మం జిల్లా సెక్రటరీకి దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ క్రికెటర్ అసోసియేషన్ కోశాధికారి వీర్ల రవికుమార్ ఉపాధ్యక్షులు నరాల నరేష్ మోహన్ నాయుడు జాయింట్ సెక్రెటరీ వీడిఐ రాజీవ్ రాజ్ క్రికెటర్లు ఎండి ఇర్షాద్ రాజశేఖర్ వెంకట్ ఫణి ఖయ్యూం రాధిక, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి పేదింటికి వెలుగులు తెచ్చే ప్రజా ప్రభుత్వం : మంత్రి పొంగులేటి

- మంగాపురం తండా అభివృద్ధికి రు. 7.65 కోట్లు
- బుద్దారం గ్రామాభివృద్ధికి రూ. 12.24 కోట్లు
- సీసీ రోడ్ల శంకుస్థాపన, సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



**సికే న్యూస్ ప్రతినిధి నేలకొండపల్లి:** రాష్ట్రంలో ప్రతి పేదింటికి వెలుగులు తెచ్చే దిశగా ప్రజా ప్రభుత్వం కృషి చేస్తోందని తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు.గురువారం ఆయన నేలకొండపల్లి మండలంలో పర్యటించి మంగాపురం తండా, బుద్దారం గ్రామాల్లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు.మంగాపురం తండాలో రు. 30 లక్షలతో అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేసిన మంత్రి, గత 20 నెలల్లో రు. 57 లక్షలతో సీసీ రోడ్లు నిర్మించామని తెలిపారు.మంగాపురం%-%నాచేపల్లి మధ్య రు. 4.50 కోట్లతో బీటీ రోడ్డు పనులు కొనసాగుతున్నాయని, రావిగూడెం%-%మంగాపురం తండా మధ్య రు. 2.22 కోట్లతో బీటీ రోడ్డు పనులు పూర్తయ్యాయని వివరించారు. అదనంగా ?7 లక్షలతో అంగన్‌వాడీ భవనం నిర్మాణం కూడా పూర్తి చేసినట్లు తెలిపారు. మొత్తం మంగాపురం తండా అభివృద్ధికి ?7.65 కోట్ల నిధులు మంజూరు చేశామని వెల్లడించారు. బుద్దారం గ్రామంలో ?26 లక్షలతో అంతర్గత సీసీ రోడ్లు నిర్మించామని, నేలకొండపల్లి%-%గంద్రాయి బీటీ రోడ్డు పై ?7 కోట్లతో బ్రిడ్జి నిర్మాణానికి టెండర్లు పూర్తి చేశామని చెప్పారు. గత 22 నెలల్లో బుద్దారం గ్రామాభివృద్ధికి మొత్తం ?12.24 కోట్ల నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. రైతు సంక్షేమం పట్ల ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి తెలిపారు. రెండు లక్షల వరకు పంట రుణమాఫీ పూర్తయిందని, రైతులకు మద్దతు ధరతో పాటు సన్నవడ్లకు క్వింటాల్‌కు ?500 బోనస్ అందిస్తున్నామని చెప్పారు. రైతు భరోసా కింద ?9 వేల కోట్ల రూపాయలు రైతుల ఖాతాల్లో జమ చేశామని వివరించారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రేషన్‌లో సన్నబియ్యం సరఫరా, కొత్త రేషన్ కార్డుల జారీ వంటి సంక్షేమ పథకాలు విజయవంతంగా అమలవుతున్నాయని తెలిపారు. గత ప్రభుత్వం పేదల గృహ నిర్మాణ పథకాలను విస్మరించిందని విమర్శించిన మంత్రి, ప్రజా ప్రభుత్వం మొదటి ఏడాదిలోనే 4.5 లక్షల ఇండ్లు మంజూరు చేసిందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ మూడు విడతల్లో ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తామని, ప్రతి సోమవారం లబ్ధిదారుల ఖాతాల్లో డబ్బులు జమ అవుతున్నాయని తెలిపారు.నేలకొండపల్లి తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో 58 మంది లబ్ధిదారులకు ?20.29 లక్షల విలువైన సిఎంఆర్ఎఫ్ చెక్కులను మంత్రి అందజేశారు.
ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి.శ్రీనివాసరెడ్డి, పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, నేలకొండపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నుపూసల సీతారాములు, తహసీల్దార్ వెంకటేశ్వర్లు, ఎంపీడీఓ ఎర్రయ్య, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

## ముదిగొండ మండలం గంధసిరి గ్రామంలో రూ.2 కోట్ల వ్యయంతో

- కాకతీయుల యుగానికి చెందిన శ్రీ సుందర మౌలేశ్వరస్వామి పురాతన దేవాలయ పునర్నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు ..





**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.**
ఈ సందర్భంగా స్థానికంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో డిప్యూటీ సీఎం మాట్లాడుతూ
ప్రభుత్వాన్ని పూర్తిగా ప్రజలకు అంకితం చేశాం.
రాష్ట్రంలో ఎంత విద్యుత్ అవసరం పెరిగినా అంతరాయం లేకుండా సరఫరా చేస్తున్నాం. ఉచిత విద్యుత్తు, రైతులకు ఉచిత సరఫరా అన్నవి కాంగ్రెస్ ప్రభుత్వాల కట్టుబాట్లు. ప్రజల సొమ్మును దోచుకునే వ్యవస్థలకు తావు ఇవ్వం.
ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు నిర్మాణం పూర్తిచేసినంత వేగంగా బిల్లులు విడుదల చేస్తాం.
విద్యారంగ అభివృద్ధికి ఎక్కువ నిధులు ఖర్చు చేస్తూ, పిల్లల భవిష్యత్తును బలోపేతం చేస్తున్నాం.
మహిళల ఆత్మస్థైర్యం కోసం వడ్డీ లేని రుణాలు అందిస్తున్నాం. ఐదేళ్లలో కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దడం లక్ష్యం.
రెండు సంవత్సరాల్లో 70 వేల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేశాం. వేలాది ప్రైవేట్ ఉద్యోగాల కోసం ప్రతి నియోజకవర్గంలో జాబ్ మేళాలు నిర్వహిస్తున్నాం.
మధిర నియోజకవర్గంలోని ఇందిరా మహిళా డైరీ దేశానికి ఆదర్శంగా నిలుస్తుంది.
మధిర ప్రజల సంక్షేమమే లక్ష్యంగా
మీరు వేసిన ప్రతి ఓటుకు గౌరవం తీసుకువచ్చేలా నియోజవర్గాన్ని అభివృద్ధి చేసుకుందాం అని డిప్యూటీ సీఎం అన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గంధసరి గ్రామం ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# పేదల పక్షపాతిగా ఇందిరమ్మ ప్రభుత్వం పని చేస్తుంది.....

- రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి
- 15 రోజులలో మీడియం, ప్రధాన రిజర్వాయర్లలో రొయ్య పిల్లల విడుదలకు చర్యలు
- కూసుమంచి మండలంలో పర్యటించి పాలేరు రిజర్వాయర్ లో చేప పిల్లలను విడుదల చేసిన మంత్రి పొంగులేటి

**సికే న్యూస్ ప్రతినిధి కూసుమంచి, నవంబర్ -14:** పేదల పక్షపాతిగా ఇందిరమ్మ ప్రభుత్వం పని చేస్తుందని రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు.మంత్రి, కూసుమంచి మండలం పాలేరు గ్రామంలోని పాలేరు రిజర్వాయర్ లో గురువారం చేప పిల్లలను విడుదల చేసారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ ప్రజల ఆశీర్వాదంతో తెలంగాణ రాష్ట్రంలో ఇందిరమ్మ ప్రభుత్వం వచ్చి 22 నెలల సమయం గడిచిందని, మన పాలనలో పేదలు భరోసాతో తల ఎత్తుకొని తిరిగే విధంగా పాలన సాగిస్తుందని అన్నారు. పేద ప్రజలకు ఎక్కడా ఇబ్బంది కలగకుండా అనేక సంక్షేమ కార్యక్రమాలను ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్నదని, అందులో భాగంగా మత్స్యకార సోదరులకు ఉపయోగపడే విధంగా నీటి వనరులలో ఉచితంగా చేప పిల్లలను విడుదల చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో అతి పెద్ద ప్రాజెక్టు పాలేరు రిజర్వాయర్ లో 2 సార్లు చేప పిల్లలను విడుదల చేశామని, మత్స్యకారుల విజ్ఞప్తి మేరకు ఈ సంవత్సరం రాబోయే 15 రోజులలో పెద్ద సైజ్ గల రొయ్య పిల్లలను రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 101 మీడియం, మేజర్ రిజర్వాయర్లలో విడుదల చేయడం జరుగుతుందని మంత్రి తెలిపారు. ఆర్భాటాలకు పోకుండా నిధులను పొదుపుగా ప్రజా సంక్షేమం కోసం మాత్రమే ప్రభుత్వం వాడుతుందని మంత్రి తెలిపారు. పేదల పక్షపాతిగా ఇందిరమ్మ ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ చేప పిల్లలు



విడుదల చేస్తున్న సమయంలో మత్స్యకారులు ముఖాలలో ఆనందం చూస్తే చాలా సంతృప్తి కలిగిందని అన్నారు. మంత్రి ఆదేశాల మేరకు రిజర్వాయర్లలో రొయ్య పిల్లలను విడుదల చేసేందుకు ఏర్పాట్లు చేస్తామని అన్నారు.
అనంతరం కూసుమంచి క్యాంప్ కార్యాలయంలో 90 మంది లబ్ధిదారులకు 37 లక్షల 97 వేల 500 రూపాయల సి.ఎం.ఆర్.ఎఫ్. చెక్కులను అందజేశారు.
ఈ కార్యక్రమంలో రాష్ట్ర మత్స్య సహకార సంఘాల సమాఖ్య చైర్మన్ మెట్టు సాయి కుమార్, ఖమ్మం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, కూసుమంచి మండల తహసిల్దార్ రవి కుమార్, ఎంపిడిఓ, ప్రజా ప్రతినిధులు, మత్స్యకార సంఘం నాయకులు, మత్స్యకారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

cknews7484@gmail.com

# ప్రజల ఆర్థిక,సామాజిక విద్యా,వైద్య అంశాలపై సిపిఎం గ్రామీణ సర్వేలను జయప్రదం చేయండి...

సిర్పంగి స్వామి సిపిఎం మండల కార్యదర్శి.

సిపిఎం యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ పిలుపుమేరకు

**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు నంబరు 13.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం.


జిల్లా వ్యాప్తంగా జరుగుతున్న ప్రజల ఆర్థిక సామాజిక, విద్యా,వైద్య అంశాలపై ఈనెల 13 నుండి 15 వరకు జరుగు గ్రామీణ సర్వేలకు ప్రజలు సహకరించి జయప్రదం చేయాలని సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి కోరారు

గురువారం రోజున మండల పరిధిలోని పులిగిల్ల గ్రామంలో గ్రామీణ సర్వే కార్యక్రమాన్ని ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో సిపిఎం జిల్లా కమిటీ గ్రామీణ ప్రాంతాల్లో ప్రజల యొక్క ఆర్థిక మరియు సామాజిక విద్యా వైద్యం వ్యవసాయం ఉపాధి లాంటి అనేక సమస్యలపై సర్వే నిర్వహించాలని పిలుపునిచ్చిందని గ్రామాల్లో అనేక మంది పేద ప్రజలకు నేటికీ సెంటు భూమిలేదని ప్రభుత్వ విద్య,వైద్యం, ఉపాధి సక్రమంగా అందడం లేదని అనేకమంది అరకొరక జీవితాలతో ఎలాంటి ఆదాయాలు లేక ప్రైవేటు అప్పుల్ని ఆశ్రయించి వాటికి వడ్డీలు చెల్లించలేక తీవ్రమైన ఇబ్బందులకు గురవుతున్నారన్నారు ప్రభుత్వం 65 సంవత్సరాలు పూర్తయితేనే పెన్షన్ ఇవ్వడం జరుగుతుందని అనేకమంది 65 సంవత్సరాలు నిండకముందే చనిపోతున్న పరిస్థితులు ఉన్నాయన్నారు అనేకమంది యువత గ్రామాల్లో ఉపాధి లేక వృద్ధ తల్లిదండ్రులను గ్రామాల్లో వదిలి పట్టణాలకు వలసలు పోయి తమ బ్రతుకులు కొనసాగిస్తున్నారని అన్నారు ప్రభుత్వాలు ఎన్ని మారినా ప్రజల యొక్క ఆర్థిక సామాజిక స్థితిలో మారడం లేదన్నారు గ్రామాల్లో వృత్తుల దెబ్బతిని వృత్తిదారులు, రైతులకు గిట్టుబాటు ధరలు లేక పంటలు నష్టపోయి అప్పుల్లో కూరుకుపోయి కూలీలుగా మారుతున్నారన్నారు ఈ సమస్యలన్నిటిపై సిపిఎం సర్వే నిర్వహించి భవిష్యత్తు పోరాట కర్తవ్యాలను రూపొందిస్తుందని తెలిపారు



ఈ కార్యక్రమంలో సిపిఎం గ్రామ శాఖ కార్యదర్శి మారబోయిన నరసింహ, సహాయ కార్యదర్శి వేముల నాగరాజు, సీనియర్ నాయకులు దొడ్డి బిక్షపతి, నాయకులు కొమ్మిడి సత్తిరెడ్డి, వడ్లకొండ శంకరయ్య మారబోయిన ముత్యాలు వడ్డెమాన్ రవి,దయ్యాల నరసింహ, మేకల జహంగీర్, వడ్డేమాన్ బాలయ్య, వరికుప్పల చిరంజీవి,అంజయ్య,దశరథ, ఈర్ల శోభ వడ్డేమాన్ లక్ష్మి, మహేష్ తదితరులు పాల్గొన్నారు

# నూతన వదూవరులను ఆశీర్వదించిన కాంగ్రేస్ పార్టీ నాయకులు



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.**

మత్కేపల్లినామవరం మాజీ సర్పంచ్ బొల్లికొండ మంగమ్మ,శ్రీనివాస్ గౌడ్ కుమారుడు కార్తీక్ గౌడ్-తేజస్విని గౌడ కల్యాణ వేడుకకు హాజరై

నూతన వదూవరులను ఆశీర్వదించిన... కాంగ్రేస్ పార్టి అదికార ప్రతినిది కూరపాటి కిషోర్ మాజీ %ఓజ్ఞ% తిరీష దంపతులు,

చింతకాని %ూూజూ% డైరెక్టర్ కిలారు మనోహర్ బాబు,

తిరపతి రామారావు ,నాయకులు కంచం కోటేశ్వరరావు,పిన్నం బ్రహ్మచారి ,ప్రసాద్ పలువురు గ్రామపెద్దలు పాల్గొన్నారు.?

# జాగిలాలతో చేగుంట పోలీస్ లు, తనిఖీలు




**నవంబర్ 13 (సీ కే న్యూస్) చేగుంట :** చేగుంట మండల కేంద్రంలో ఉన్న వడియారం రైల్వే స్టేషన్ లో చేగుంట ఎస్ ఐ చైతన్య కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో బాంబ్ స్కాడ్. నార్కోటిక్ జాగిలాలతో ప్రత్యేక పోలీస్ బృందం తనిఖీలు నిర్వహించారు. అనంతరం మండల కేంద్రంలోని కిరాణాదుకాణాలను, హొటల్లలో నార్కోటిక్ జాగిలాలతో తనిఖీలు చేశారు. మాదక ద్రవ్యాల నిర్మూలనతో పాటు అవంచానీయ సంఘటనలు జరగకుండా చర్యలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ,శ్రీనివాస్ కానిస్టేబుల్, తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ వయో వృద్ధుల వారోత్సవాల పోస్టర్ ఆవిష్కరణ



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, (సాయి కౌశిక్),నవంబర్ 13,** అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవాన్ని పురస్కరించు కొని జరుగుచున్న ఈ నెల 12 వ తారీఖు నుండి 19 వరకు జరుగుతున్న అంతర్జాతీయ వయో వృద్ధుల దినోత్సవ వారోత్సవాలలో భాగంగా నేడు అడిషనల్ కలెక్టర్ విద్యా చందన (లోకల్ బాడీస్) మరియు జిల్లా సంక్షేమ అధికారిణి స్వర్ణలత లేనినా ఆధ్వర్యంలో సంయుక్తంగా పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ అన్ని లైన్ డిపార్ట్మెంట్స్, స్వచ్ఛంద సంస్థలు ఈ వారోత్సవాలలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. జిల్లా సంక్షేమ అధికారిణి స్వర్ణలత లేనినా మాట్లాడుతూ నేటి సమాజంలో వృద్ధులు ఆదరణకు నోచుకోవడం లేదని, కొంతమంది కుటుంబ సభ్యులు వృద్ధులను పోషణ బాధ్యతలు నిర్వహించకుండా వారిని హింసిస్తున్నారని, వయో వృద్ధులకు ఉన్న చట్టం, హక్కును అందరికీ తెలిసేలా ఈ వారం రోజులు గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖ డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ సైదులు, సీనియర్ సిటిజన్స్ సభ్యులు నాగేశ్వర రావు, సందీప్, బ్రహ్మ కుమారి మహేశ్వరి, సిడిపివోలు పద్మ, లక్ష్మీ ప్రసన్న, కార్యాలయ సిబ్బంది వర ప్రసాద్, నరేష్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# బీసీలకు 42 శాతం రిజర్వేషన్ చట్టం చేయాలి.



**సి కే న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు నవంబరు 13.**

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలో.

పార్లమెంట్లో రాజ్యాంగ సవరణ చేసి తొమ్మిదవ షెడ్యూల్ లో చేర్చాలి

ధర్మ పోరాట దీక్షను ప్రారంభించిన ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు దుబ్బ రామకృష్ణలి

బీసీలకు విద్య, ఉద్యోగ రాజకీయ రంగాలలో42 శాతం రిజర్వేషన్ కల్పించాలని కోరుతూ వలిగొండ మండల కేంద్రంలో గురువారం బీసీ సంఘం జిల్లా నాయకుడు సాయిని యాదగిరి ఆధ్వర్యంలో ధర్మ పోరాట దీక్షను చేపట్టారు. ఈ దీక్షా శిబిరానికి అఖిలపక్ష పార్టీ లు ,వివిధ కుల సంఘాల సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేసే వరకు కేంద్ర ప్రభుత్వం పైన ఒత్తిడి తీసుకురావాలన్నారు. రానున్న కాలంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు. బీసీలకు న్యాయమైన డిమాండ్ 42 శాతం రాజకీయ ,ఉద్యోగ భద్రత కు రిజర్వేషన్ల అమలుకై పోరాటం కొనసాగిస్తామని ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల పార్టీ సహాయ కార్యదర్శి ఎల్లంకి మహేష్, తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు శీలం స్వామి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు కంకల కిష్టయ్య,బి.ఎస్.పి జిల్లా ఉపాధ్యక్షులు గుండు కృష్ణ గౌడ్, మండల అధ్యక్షులు సుక్క శ్రీకాంత్, టి యు జేఏసీ రాష్ట్ర నాయకులు గాజుల యాదగిరి,డి.ఎస్.పి జిల్లా నాయకులు రాకేష్, ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి సుద్దాల సాయికుమార్ ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు పల్లెర్ల రామచందర్,గంధమల్ల శ్రీనివాస్, ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షుడు మారగోని శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన చింతకాని మండల కాంగ్రెస్ నాయకులు

**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.** మండల పరిధిలోని మత్కేపల్లి(నామవరం) మాజీ సర్పంచ్ బొల్లికొండ శ్రీనివాస్ గౌడ్- మంగమ్మ దంపతుల కుమారుడు కార్తీక్ గౌడ్-తేజస్విని గౌడ్ వివాహానికి హాజరై

నూతన వదూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో.. మత్కేపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ %డ% మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంబటి వెంకటేశ్వరరావు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ బందెల



నాగార్జున, సిలివేరు సైదులు,గోద వెంకన్న, పొన్నం సురేష్, బొల్లి కొండ కొండల్, తదితరులు పాల్గొన్నారు.

# 16న జరిగే జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలి

- ప్రజాసంఘాల ఆధ్వర్యంలో విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నాం
- సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, (సాయి కౌశిక్), నవంబర్ 13,** సింగరేణి సంస్థ సౌజన్యంతో స్థానిక శాసనసభ సభ్యులు కూనంనేని సారధ్యంలో ఈ నెల 16న మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా తెలిపారు. ఈ జాబ్ మేళాలో 65 కంపెనీలకు పైగా పాల్గొననున్నాయని, మూడువేలకుపైగా ఉద్యోగాల కల్పనా లక్ష్యంగా జాబ్ మేళా నిర్వస్తున్నట్లు తెలిపారు. సంస్థ ద్వారా విడుదలైన క్యూయర్ కోడ్ ద్వారా అప్పటివరకు మూడు వేలమంది నిరుద్యోగులు తమ పేర్లు నమోదు చేసుకున్నారని తెలిపారు. కొత్తగూడెం క్లబ్బులో ఉదయం 9 గంటల నుంచి ఐదు గంటలవరకు జాబ్ మేళా నిర్వహిస్తున్నారని, శిభిరంలో కూడా నమోదు ప్రక్రియ చేపట్టేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. శిభిరాన్ని రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి భట్టి భట్టి విక్రమార్క, స్థానిక ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ప్రారంభిస్తారని, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, సింగరేణి అధికారులు ప్రారంభ కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు. జిల్లాతోపాటు ఇతర జిల్లా నిరుద్యోగులకు కూడా అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు. సిపిఐ, యువజన, విద్యార్థి, మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నట్లు సాబీర్ పాషా తెలిపారు.

# ప్రజా ప్రభుత్వంలో నెరవేరుతున్న పేదల ఆశలు..

ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారుని ఇంటికి వెళ్లి కలిసిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.**

వారి ఆనందం మాటల్లో చెప్పలేనంతగా కనిపించింది. ఎన్నాళ్లుగానో కలగా పెట్టుకున్న స్వంత ఇంటి కలలు నిజమైన అని పెనుగొండ శివకృష్ణ నాగమణి దంపతులు భావోద్వేగంతో అన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాకే తమలాంటి పేద కుటుంబాల కలలు నెరవేరుతున్నాయని, ఇక పిల్లలు సురక్షితంగా, సౌకర్యంగా జీవించే ఇంటిని పొందడం జీవితం లో పెద్ద బహుమతిలా అనిపిస్తోందని చెప్పారు.

ఇల్లు ఆమోదం నుండి నిర్మాణం వరకూ ప్రభుత్వం ఇచ్చిన సహాయం, చూపిన శ్రద్ధ తమ కుటుంబానికి కొత్త ఆశను ఇచ్చిందని డిప్యూటీ సీఎం పైన ప్రశంసలు కురిపించారు. మా జీవితంలో వెలుగు నింపింది కాంగ్రెస్ ప్రభుత్వమే అని వారు గర్వంగా అన్నారు.

# తపస్ ఆధ్వర్యంలో కాళోజి నారాయణరావుకు ఘననివాళి



**నవంబర్ 13 (సీ కే న్యూస్) చేగుంట :** తపస్ ఆధ్వర్యంలో చేగుంట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కాళోజి నారాయణరావు వర్ధంతి సందర్భంగా వారికీ పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా తపస్ మెదక్ జిల్లా ప్రధాన కార్యదర్శి చల్లా లక్ష్మణ్ మాట్లాడుతూ "పుట్టుక నీది, చావు నీది, బతకంతా తెలంగాణగా" జీవించిన చలనశీలి అని, "అన్యాయాన్నెదిరిస్తే నా గొడవకు సంతృప్తి – అన్యాయం అంతరిస్తే నా గొడవకు ముక్తిప్రాప్తి అని, అన్యాయాన్నెదిరించిన వాడే నాకారాధ్యుడు" అని సగర్వంగా ప్రకటించన గొప్ప వ్యక్తి అని వారన్నారు. ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు రాజేశ్వర్, తపస్ మండల అధ్యక్షులు రావుల వెంకటేష్, రాధ, సరస్వతి, భవాని, రమాదేవి, శారద,శ్రీవాణి, ఉమామహేశ్వరి, ఉమా దేవి, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు

# నూతన వధూవరులను ఆశీర్వదించిన గౌడ సంఘ నాయకులు.

**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.** ఖమ్మం జిల్లా చింతకాని మండలం మతికేపల్లినామవరం వాస్తవ్యులు బొల్లి కొండ శ్రీనివాస్ గౌడ్ మంగమ్మ గౌడ్ %జుఞ% సర్పంచ్ కనిష్ట పుత్రుడు కార్తీక్ గౌడ్ తేజస్విని గౌడ్ కట్టేకోల బుచ్చయ్య గౌడ్ ం అరుణ గౌడ్ ఏకైక పుత్రిక సింగరేణి మండలం చీమలపాడు వాస్తవ్యులు నూతన వధూవరులను ఆశీర్వదించిన అమరగాని వెంకన్న గౌడ్ రాష్ట్ర గౌడ సంఘ నాయకులు బిచ్చల తిరుమల రావు గౌడ్ తెలంగాణ రాష్ట్ర



ఉద్యమకారులు %ణ=% తోడేటి దుర్గాప్రసాద్ గౌడ్ గోపా ఉపాధ్యక్షులు పోలంపల్లి నాగరాజు గౌడ్ బెల్లంకొండ చిన్న భాస్కర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## పాలకులు మారిన మారని బతుకులు..

● పాలకవర్గాలు లేక గ్రామలు అభివృద్ధి అస్తవ్యస్తం..



**అడ్డగూడూర్ మండల సి కే న్యూస్** ఈ రోజు భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు సీపీఎం లక్ష్మీ దేవి కాల్వ గ్రామ శాఖ ఆధ్వర్యంలో ఆర్థిక సామాజిక కుటుంబ సర్వే సీపీఎం జిల్లా కార్యదర్శి యం.డి జహంగీర్ ప్రారంభించడం జరిగింది.

ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కార్యదర్శి యం.డి జహంగీర్ మాట్లాడుతూ గ్రామాల్లో పాలక వర్గం లేక సుమారు 10 నెలలు గడుస్తున్నా కూడా అధికార పార్టీ మాత్రం స్పెషల్ ఆఫీసర్ పాలన కొనసాగుస్తున్నది అన్ని చెపుకుంటా కాలం గడుపుతున్నారు తప్ప సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని అన్ని అన్నారు. అదే విధంగా గ్రామాల్లో దళితులు సేద్యం చేసుకుంటున్న 492 సర్వే నంబర్ లో ఉన్న భూమిని దళితులకు పక్క పట్టాలు ఇచ్చి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందే విదంగా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. అదే విధంగా గ్రామంలో డ్రైనేజి సమస్య తీవ్రతరంగ ఉందని అదే విధంగా గ్రామంలో సబ్ సెంటర్ ఏర్పాటు చేసి ప్రజలకు వైద్యం అందించాలని కోరారు గ్రామంలో ప్రజలు అనేక సమస్యలతో ప్రజలు అతలాకుతలం అయితున్నారు అన్ని అన్నారు మేము గ్రామాల్లో ప్రతి గడపకు పోయినప్పుడు ప్రజల గాథ వర్ణరితం గా ఉంది అన్ని అన్నారు. జిల్లా వ్యాప్తంగా సుమారు 50 గ్రామాల్లో ఆర్థిక,సామాజిక కుటుంబ సర్వే మొదటి విడతగా నిర్వహిస్తున్నామని వచ్చిన సమస్యలను క్రుడికారించి మరల రెండవ విడత సర్వే నిర్వహించి సమస్యలను పరిష్కారం కోసం జిల్లా కలెక్టర్ కార్యాలయం ముట్టడికి పిలుపునిస్తామని అన్నారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న కుటుంబాలు అన్ని ఆర్థిక,సామాజిక కుటుంబ సర్వేలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బొల్లు యాదగిరి,సీపీఎం మండల కార్యదర్శి బుర్రు అనిల్ కుమార్, శాఖ కార్యదర్శి బండి నర్సింహాస్వామి,ఆకుల సోమల్లు,మామిడ్ల నర్సయ్య,యాదగిరి, బొమ్మగాని వీరయ్య, కన్నెబోయిన సోమయ్య,బండి యాదయ్య,పనుమటి నాగయ్య,బీనబోయిన భద్రయ్య,బండి నర్సింహాస్వామి,తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ రాజ్యాంగ ఆమోద దినోత్సవాన్ని నవంబర్ 26 న ఘనంగా నిర్వహించండి..

● దళిత బహుజనులకు నీలం నాగేంద్ర పిలుపు..

**ఒంగోలు సి కే న్యూస్ :**నవంబర్ 26న 76వ రాజ్యాంగ ఆమోద దినోత్సవాన్ని దళిత బహుజనులు ఘనంగా నిర్వహించాలని దళిత హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు నీలం నాగేంద్రరావు పిలుపునిచ్చారు.గురువారం ఒంగోలులోని తన కార్యాలయంలో జరిగిన సమావేశంలో నాగేంద్రరావు మాట్లాడుతూ దళితుల పోరాటాలు,ఆచరణ వల్లే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రాజ్యాంగ ఆమోద దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహిస్తున్నాయన్నారు.1949 నవంబర్ 26న రాజ్యాంగానికి ఆమోదముద్ర పడినా,కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రాజ్యాంగ దినోత్సవాన్ని నిర్వహించలేదన్నారు.అంబేద్కరిస్టులు,దళితులు సొంత ఖర్చులతో దేశవ్యాప్తంగా రాజ్యాంగ ఆమోద దినోత్సవాన్ని నిర్వహిస్తూ వచ్చారన్నారు.దీంతో ఈ ఆనవాయితీని కేంద్ర ప్రభుత్వం అనివార్యంగా కొనసాగించాల్సి వచ్చిందన్నారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రాజ్యాంగ ఆమోద దినోత్సవాన్ని అధికారింగా నిర్వహించటం 2015లో మొదలైందన్నారు.భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చాక,మన దేశానికి రాజ్యాంగాన్ని రూపొందించేందుకు పలువురు విద్యావేత్తలు, న్యాయ నిపుణులు, వివిధ రంగాల ప్రముఖులతో రాజ్యాంగ నిర్మాణ సభను ఏర్పాటు చేశారన్నారు.ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారతదేశానికి రాజ్యాంగాన్ని రూపొందించడమంటే అంత సులువు కాదన్నారు.అందుకే రాజ్యాంగ రూప కల్పనకు రెండేళ్లకు పైనే సమయం పట్టిందన్నారు.డాక్టర్ బీఆర్ అంబేద్కర్ నేతృత్వంలో రాజ్యాంగం రూపొందిందన్నారు.భారత పార్లమెంట్ ఆమోదం కోసం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఇచ్చిన రాజ్యాంగ ప్రతిని 1949 నవంబర్ 26న పార్లమెంటు ఆమోదించిందన్నారు.ఈ రాజ్యాంగం 1950 జనవరి 26 నుండి అమల్లోకి వచ్చిందన్నారు.అందుకే నవంబర్ 26న రాజ్యాంగ ఆమోద దినోత్సవాన్ని, జనవరి 26న రాజ్యాంగ అమలు దినోత్సవాన్ని (గణతంత్ర దినోత్సవం) నిర్వహిస్తారన్నారు.మతోన్మాద బిజెపి ప్రభుత్వంలో దళితులు ఏమరుపాటుగా ఉంటే,దళితుల హక్కుల్ని కాల రాసే ప్రమాదం ఉందన్నారు.అగ్రకుల, మనువాద పాలకుల ఏలికలో దళిత బహుజనులు నిరంతరం అప్రమత్తులై ఉండాలన్నారు.దళిత సంస్కృతిని,ఆచార సాంప్రదాయాలను,ఆత్మగౌరవ ప్రతిఘటన పోరాటాలను కొనసాగించాలన్నారు.

## యాదవ సంఘం గ్రామ అధ్యక్షునీ కుటుంబని పరమచించిన కత్తికార్తీక గౌడ్



**నవంబర్ 13 (సీ కే న్యూస్) చేగుంట :**చేగుంట మండల్ గొల్లపల్లి గ్రామంలో యాదవ సంఘం గ్రామ అధ్యక్షులు, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు
కావేటి యాదయ్య (57) గుండెపోటుతో మరణించడం జరిగింది.విషయం తెలుసుకొని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు కత్తి కార్తిక గౌడ్ వారి కుటుంబ సభ్యులను కలిసి, పరామర్శించడం జరిగింది.ఈ కార్యక్రమం లో తాజా మాజీ ఎంపీటీసీ బింగి గణేష్,పట్నం యాదగిరి, కావేటి శ్రీకాంత్,మహేష్, పోచయ్య, పరశు రాములు,మహేందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# బీసీ, ఎస్సి, ఎస్టీ, మత మైనారిటీ, రెడ్డి, వెలమ, బ్రాహ్మణ పేదల కు రాజ్యాధికారం లక్ష్య సాధన కై సామాజిక చైతన్య యాత్ర..

**అలిగే జీవన్ న్యాయవాది, %=ా×% ఉమ్మడి మెదక్ జిల్లా అధ్యక్షులు.**

**నవంబర్ (13) సి కె న్యూస్ జిల్లా సంగారెడ్డి.**

సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గం లోబీసీ, ఎస్సి, ఎస్టీ, మత మైనారిటీ, రెడ్డి, వెలమ, బ్రాహ్మణ పేదల కు రాజ్యాధికారం లక్ష్య సాధన కై సామాజిక చైతన్య యాత్ర కొనసాగిస్తున్నామని న్యాయవాది, %=ా×% ఉమ్మడి మెదక్ జిల్లా అధ్యక్షులు అలిగే జీవన్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాంగం అమలులో కి వచ్చి దశబ్దాలు గడుస్తున్నా పేద వర్గాలకు ఒరిగిందేమి లేదని, అంబేద్కర్ కలలుగన్న అశోక రాజ్యం రావాలని, అణగారిన వర్గాలు అధికారం లోకి తేవడానికి %=ా×% యాత్ర చేస్తుందని, ఉమ్మడి మెదక్ జిల్లా వ్యాప్తంగా కొనసాగుతుందని అలిగే జీవన్ తెలిపారు.








## విద్యా ప్రమాణాల మెరుగుదలే లక్ష్యం....



● దూలపల్లి ప్రభుత్వ పాఠశాలలను సందర్శించిన కందాడి జ్యోత్స్న శివారెడ్డి

● విద్యా ప్రమాణాలు, పారిశుధ్యం, మౌలిక వసతులపై సమీక్ష విద్యార్థులు, సిబ్బందితో నేరుగా సంభాషణ

**కుత్బుల్లాపూర్ నవంబర్ 13 సి కే న్యూస్** తెలంగాణ రాష్ట్ర విద్యా కమిషన్ సభ్యురాలు కందాడి జ్యోత్స్న శివారెడ్డి గురువారం దూలపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను సందర్శించారు. విద్యా ప్రమాణాలు, విద్యార్థుల అభివృద్ధి, పాఠశాలల్లో అందుబాటులో ఉన్న మౌలిక వసతులను సమీక్షించారు.ఈ సందర్భంగా జ్యోత్స్న శివారెడ్డి పాఠశాలల్లోని తరగతి గదులు, వంటగది సౌకర్యాలు, పారిశుధ్య వ్యవస్థ, తాగునీటి సదుపాయాలు, మధ్యాహ్న భోజన పౌష్టిక ప్రమాణాలను పరిశీలించారు. విద్యార్థులకు అందించే ఆహార నాణ్యతను తనిఖీ చేసి, సిబ్బందితో భోజన వంట విధానాలపై చర్చించారు.తరగతి గదుల్లో విద్యార్థులతో నేరుగా మాట్లాడి వారి అభ్యాస స్థాయి, బోధన పద్ధతులపై వివరాలు తెలుసుకున్నారు. విద్యార్థుల అభిప్రాయాలు విని, విద్యా ప్రమాణాల మెరుగుదలకు తగిన సూచనలు ఇచ్చారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు , ఉపాధ్యాయులతో సమావేశమై, విద్యార్థుల హాజరు, పాఠ్యపుస్తకాల వినియోగం, పాఠశాల నిర్వహణపై సమీక్ష జరిపారు. పాఠశాల పరిశుభ్రత, విద్యార్థుల ఆరోగ్యం, డిజిటల్ విద్యా వసతులపై మరింత శ్రద్ధ చూపాలని సూచించారు.ఈ పర్యటనలో విద్యా శాఖ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు పాల్గొన్నారు. పాఠశాలల అభివృద్ధి కోసం అవసరమైన సదుపాయాలు అందించేందుకు చర్యలు తీసుకుంటామని అధికారులు హామీ ఇచ్చారు.

## ఉమెన్స్ థీమ్ పార్క్ పనుల పరిశీలించిన: కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి..



**రంగారెడ్డి జిల్లా, ఎల్బీనగర్ నవంబర్ 13, సి కే న్యూస్** ఎల్బీనగర్ నియోజకవర్గం బి.ఎన్. రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని సచివాలయ నగర్, ఎన్జీఓస్ కాలనీలో అభివృద్ధి జరుగుతున్న ఉమెన్స్ థీమ్ పార్క్ పనులను గురువారం బి.ఎన్. రెడ్డి నగర్ డివిజన్ జిహెచ్ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి సంబంధిత ఇంజనీరింగ్ విభాగం ఎఈ కార్తీక్ గారితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ, త్వరలోనే మహిళల కోసం ప్రత్యేకంగా ఈ పార్క్‌ను అందుబాటులోకి తీసుకువచ్చేలా అభివృద్ధి పనులు వేగంగా కొనసాగుతున్నాయని తెలిపారు. మహిళలకు సౌకర్యవంతమైన వాతావరణం కల్పించడానికి ఈ పార్క్‌ను పూర్తిగా మహిళలకు మాత్రమే ఉద్దేశించి నిర్మిస్తున్నట్టు చెప్పారు. అలాగే, పనులు ఎలాంటి ఆటంకాలు లేకుండా వీలైనంత త్వరగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పార్టీ డివిజన్ ప్రధాన కార్యదర్శి విష్ణువర్ధన్ రెడ్డి, బీజేవైఎం అధ్యక్షులు సురేష్ కుమార్, ఇంజనీరింగ్ విభాగం వర్క్ ఇన్స్పెక్టర్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## క్విస్ కళాశాలలో నవంబర్ 26న అంతర్జాతీయ సదస్సు..

● బ్రోచర్ ఆవిష్కరించిన యాజమాన్యం..

● అంతర్జాతీయ యూనివర్సిటీల భాగస్వామ్యంలో నిర్వహణ..



**ఒంగోలు నవంబర్ 13 సి కే న్యూస్ :**ఒంగోలులోని క్విస్ ఇంజనీరింగ్ కళాశాలలో నవంబర్ 26న అంతర్జాతీయ సదస్సు నిర్వహించనున్నట్లు విద్యాసంస్థల అధినేత డాక్టర్ నిడమానూరి సూర్య కల్యాణ్ చక్రవర్తి,ఎగ్జిక్యూటివ్ వైస్ ఛైర్మన్ డాక్టర్ నిడమానూరి శ్రీ గాయత్రి దేవి మీడియాకి తెలియజేశారు.ఇంటర్నేషనల్ మల్టీకాన్ఫరెన్స్ ఆన్ ఇంజినీరింగ్,సైన్స్ %ఆ% టెక్నాలజీ (%×వీజజుూ% - 2025) పేరుతో ఈ కాన్ఫరెన్స్ ఏర్పాటు చేస్తున్నారు.ఈ కార్యక్రమానికి సంబంధించి బ్రోచర్ ను విడుదల చేశారు.క్విస్ ఇంజనీరింగ్ కళాశాల,యూనివర్సిటీ ఆఫ్ పర్పిచ్యుయల్ హెల్ప్ సిస్టమ్ డాల్టా ఫిలిపైన్స్ యూనివర్సిటీ,టాగుయిగ్ (%ూా+ఖ×+%) సిటీ యూనివర్సిటీ ఫిలిపైన్స్ సంయుక్తంగా ఈ సదస్సు నిర్వహించనున్నారు.ట్రాన్స్ ఫార్మింగ్ సొసైటల్ ప్రోగ్రెస్ ట్రూ ఇంటిగ్రేటెడ్ సైన్స్, ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ అనే అంశంపై వివిధ దేశాల నుంచి రిసెర్చ్ పేపర్లు ఈ సదస్సులో ప్రజంట్ చేయనున్నారని కళాశాల యాజమాన్యం వెల్లడించింది.ఈ బ్రోచర్ విడుదల కార్యక్రమంలో అంతర్జాతీయ యూనివర్సిటీలకి చెందిన ప్రముఖులు ఆన్ లైన్ ద్వారా హాజరై ఇలా అన్నారు.ఈ కార్యక్రమం నిర్వహించడం చాలా ఆనందంగా ఉందని,రిసెర్చ్ కోసం ఇలాంటి కార్యక్రమాలు చేయడం ఎంతో మంచి పరిణామం అని అభిప్రాయపడ్డారు.ఇలాంటి సదస్సుల ద్వారా కొత్త కొత్త ఆవిష్కరణలు ప్రపంచంలోకి వస్తాయని చెప్పారు.కార్యక్రమంలో క్విస్ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్వై.వి.హనుమంతరావు,డీపీఎస్ ఆర్ డైరెక్టర్ డాక్టర్ బి.వి.సుబ్బారావు, వివిధ విభాగాల హెచ్ వోడీలు,డీన్లు పాల్గొన్నారు.బ్రోచర్ లాంచింగ్ కార్యక్రమాన్ని కన్వీనర్ డాక్టర్ మౌళిచంద్ర పర్యవేక్షించారు.

## స్వయం సంస్కరణే శక్తి - ప్రొఫెషనల్ గ్రూమింగ్‌పై అవగాహన..







**రంగారెడ్డి జిల్లా, మహేశ్వరం, నవంబర్ 13, సి కే న్యూస్** ప్రభుత్వ డిగ్రీ కళాశాల, మహేశ్వరం లో ప్రిన్సిపాల్ డాక్టర్ సంగి రమేశ్ ఆదేశాల మేరకు మహిళా సాధికారత విభాగం, అంతర్గత కంప్లైంట్ కమిటీ (%×జజ%), మహిళా భద్రత విభాగం, జాతీయ సేవా పథకం (%చీూ%) సంయుక్త ఆధ్వర్యంలో "స్వయం సంస్కరణే శక్తి %-% ఉన్నత విద్యలో అడుగుపెడుతున్న యువతులకి ప్రొఫెషనల్ గ్రూమింగ్ మార్గదర్శకం" పేరుతో కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా న్యాయవాది %ఆ% కాస్మోటాలజిస్ట్ కుమారి ప్రశాంతి తంబాల్ల హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రొఫెషనలిజం, వ్యక్తిగత పరిశుభ్రత, ఇంటర్వ్యూ నైపుణ్యాలు, ప్రెజెంటేషన్ టెక్నిక్స్ పై మార్గదర్శనం చేశారు. వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఇంతియాజుద్దీన్ ఫారూకి అధ్యక్షత వహించారు. డాక్టర్ ఫర్హత్ నాజ్నీన్, డాక్టర్ జహీదా బేగం, డాక్టర్ ఉపేంద్ర, డాక్టర్ గోపాల్, డాక్టర్ శ్రీహరి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## లో వోల్టేజి సమస్యను పరిష్కరించండి



**పెబ్బేర్ సి కే న్యూస్ :**పెబ్బేర్ మండల పరిధిలోని కంచిరావుపల్లి గ్రామం లో విద్యుత్ ట్రాన్స్ఫారం లేక లో వోల్టేజ్ సమస్యతో టీవీలు ఫ్యాన్లు ఎలక్ట్రికల్ సామాన్లు కాలిపోతున్నాయని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బత్తుల బాల గౌడ్ గురువారం రోజున పెబ్బేరు విద్యుత్ శాఖ ఏఈ కి వినతపత్రం అందజేశారు .గ్రామంలో జమ్ములమ్మ గుడి దగ్గర, ఊర బావి దగ్గర, బీరప్ప గుడి దగ్గర, 100 కేవీస్ ట్రాన్స్ఫారాలు ఏర్పాటు చేయాలని ఆయన కోరుతూ, మరియు జమ్ములమ్మ గుడి దగ్గర ఉన్న ఇండస్ట్రియల్ కనెక్షన్ ను గ్రామానికి సరిపడా చేసే విధంగా చూడాలని ఏఈని కోరినారు. లో వోల్టేజ్ సమస్యను ఎమ్మెల్యే తుడి మెగా రెడ్డి దృష్టికి తీసుకు వెళుతున్నట్లు ఆయన తెలిపారు. ఎమ్మెల్యే దగ్గర నుండి 100 కేవీస్ ట్రాన్స్ఫర్లు మంజూరు కి కృషి చేస్తానని ఆయన తెలిపారు.

## ఏపీలోనూ ఉగ్రలింక్ లు



ఢిల్లీలోని రెడ్ ఫోర్ట్ సమీపంలో జరిగిన కారు బాంబు పేలుడు కేసును ఎన్ఐఏ దర్యాప్తు చేస్తోంది. ఈ క్రమంలో వెలుగులోకి వచ్చిన వివరాలతో పలు రాష్ట్రాల్లో ఉగ్రవాద సానుభూతిపరులను పట్టుకుంటోంది. బుధవారంఆంధ్రప్రదేశ్‌లో జాతీయ దర్యాప్తు సంస్థ విస్తృత సోదాలు చేపట్టింది. గుంటూరు, విజయనగరం, విశాఖపట్నం ప్రాంతాల్లో ఉగ్ర మూలాలు, రాడికలైజేషన్ నెట్‌వర్క్‌లపై అనుమానంతో అధికారులు దాడులు చేశారు. 5మందిని డిటేన్ చేసి, ల్యాప్‌టాప్‌లు, మొబైల్స్, రాడికల్ మెటీరియల్‌లు స్వాధీనం చేసుకున్నారు. ఇటీవల ఏపీలో –కొరసాన్ మూలాలు బయటపడ్డాయి. ఢిల్లీ పేలుడుకు ఏపీ లింక్ ఉందా అనే అనుమానంతో జాతీయదర్యాప్తు సంస్థ ఆదిశగా విచారణ చేస్తోంది. రాష్ట్ర పోలీస్, %ూూ%లతో కలిసి ఈ ఆపరేషన్ జరుగుతోందిఢిల్లీ హెడ్‌క్వార్టర్స్ నుంచి వచ్చిన స్పెషల్ టీమ్‌లు మంగళవారం తెల్లవారుజామున 5:30 గంటలకు ఏపీలోనిమూడు కీలక ప్రాంతాల్లో సోదాలు ప్రారంభించినట్లుగా తెలుస్తోంది. గుంటూరులో అహ్మద్ అలీ అనే యువకుడి ఇంటిపై దాడి చేసి, %×ూ×ూ% ప్రచార మెటీరియల్, టెలిగ్రామ్ చాట్ లాగ్స్ స్వాధీనం చేసుకున్నారు. అతన్నిడిటేన్ చేసి, విచారణ చేస్తున్నారు. గతంలో ఈ యువకుడు రాడికలైజేషన్ గ్రూపుల్లో చాట్‌లు చేసినట్టు తేలింది. విజయనగరం మదరసాలో మూలాలు ఉన్నాయనే ఇంటెలిజెన్స్ ఆధారంతో జాతీయ దర్యాప్తు సంస్థటీమ్‌సోదాలు చేసింది. ముగ్గుర్ని డిటేన్ చేశారు. విశాఖపట్నం మధురవాడ, మునసవాడలో రెండు ఇళ్లలో దాడులు చేశారు. ఇద్దరు బ్రోకర్లను అదుపులోకి తీసుకున్నారు. వీరు రాడికలైజ్డ్ యువకులను రిక్రూట్ చేసి, ఢిల్లీపేలుడుకు లాజిస్టిక్ సపోర్ట్ ఇచ్చినట్టు అనుమానం. గత నెలలో ఏపీలోని విజయనగరంలో కాన్స్పిరసీ కేసులో జాతీయ దర్యాప్తు సంస్థ చార్జ్‌షీట్ ఫైల్ చేసింది. ఇక్కడ ఇద్దరు మౌల్వీలు ఆన్‌లైన్ రాడికలైజేషన్ చేసి,యువకులను రిక్రూట్ చేసినట్టు తేలింది. గుంటూరు, విశాఖలో కూడా మూలాలు బయటపడినందున విస్తృతంగా సోదాలు నిర్వహిస్తున్నారు. ఏపీ డీజీపీ ఆదేశాల మేరకు బాంబ్ స్క్వాడ్‌లు, %ూూ% టీమ్‌లు విజయవాడ, విశాఖ, తిరుపతి వంటి ముఖ్య నగరాల్లో సోదాలు నిర్వహిస్తున్నారు. పబ్లిక్‌కు "సస్పిషియస్ ఆబ్జెక్టులు కనిపిస్తే 100 డయల్ చేయండి" అని సూచించారు. రాడికలైజేషన్ గ్రూపులు, ఫండింగ్ సోర్సెస్‌పైఎన్ఐఏ దృష్టి పెట్టింది.

## ఆత్మ పరిశీలనలో తప్పొప్పులు గుర్తించిన ప్రవీణ్ ప్రకాష్

:మాజీ అధికారి ప్రవీణ్ ప్రకాష్ జగన్ హయాంలో తీసుకున్న కొన్ని నిర్ణయాలపై మాజీ డీజీ ఏబీ వెంకటేశ్వరరావు , మాజీ అధికారి జాస్తి కృష్ణకిషోర్‌లకు పబ్లిక్‌గా క్షమాపణలు చెప్పారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే వాలంటరీ రిటైర్‌మెంట్ తీసుకున్న ప్రవీణ్ ప్రకాష్, తన తప్పులను ఒప్పుకుంటూ భావోద్వేగపూరిత వ్యాఖ్యలు చేస్తూ వీడియో విడుదల చేశారు. 30 ఏళ్లుగా ఆంధ్రప్రదేశ్‌తో అనుబంధం కలిగి ఉన్నాను. ఒక్క రూపాయి కూడా అవినీతి ద్వారా సంపాదించలేదు. ఎప్పుడూ చట్ట విరుద్ధంగా ఫైల్‌లలో నోటింగ్ చేయలేదు, అనుమతి ఇవ్వలేదు. నా జూనియర్లకు కూడా అలాంటి సూచనలు చేయలేదు అని అన్నారు. గత ఏడాది జూన్–జూలైలో విజయవాడలో ఉండగా సోషల్ మీడియాలో తీవ్ర ట్రోలింగ్‌కు గురికావడంతో మానసికంగా కుంగిపోయానని, అది %ఎ=ూ% తీసుకోవడానికి కారణమైందని వెల్లడించారు. అక్టోబర్‌లో ఢిల్లీకి వచ్చిన
తర్వాత ఏడాది పాటు ఆత్మపరిశీలన చేశానని, తన తప్పులను గుర్తించానని చెప్పారు. 2000–2004 మధ్య గుంటూరు, విజయవాడ మున్సిపల్ కమిషనర్‌గా పనిచేసిన సమయంలో ప్రజల నుంచి ఎంతో ప్రేమ,
ఆదరణ, హీరో వర్షిప్ లభించిందని ప్రవీణ్ ప్రకాష్ గుర్తుచేసుకున్నారు. హైదరాబాద్, ఢిల్లీ, లండన్, న్యూయార్క్, వాషింగ్టన్, కెనడాలలో కూడా గుంటూరు–విజయవాడ ప్రజలు నన్ను గుర్తుపట్టి ఆప్యాయంగా మాట్లాడేవారు. అది నాకు ఆక్సిజన్ లాంటిది, పని చేయడానికి ప్రేరణ అని అన్నారు. అయితే, సడెన్‌గా ఆ ఆదరణ ట్రోలింగ్‌గా మారడం తనలో మానసిక ఆందోళన కలిగించిందని, ఆత్మపరిశీలనలో సమాజం తనపై పెట్టుకున్న అంచనాలకు తగ్గట్టు వ్యవహరించలేకపోయానని గ్రహించానని చెప్పారు.ముఖ్యంగా 2020లో జనరల్ అడ్మినిస్ట్రేషన్ డిపార్ట్‌మెంట్ ప్రిన్సిపల్ సెక్రటరీగా పనిచేస్తున్నప్పుడు వచ్చిన ఒక ఫైల్ గురించి ప్రవీణ్ ప్రకాష్ వివరించారు. డీజీపీ కార్యాలయం నుంచి వచ్చిన ఆ ఫైల్‌లో అడిషనల్ ఏబీ వెంకటేశ్వరరావు (1989 బ్యాచ్ %ఞూ%)పై డిసిప్లినరీ యాక్షన్ సిఫార్సు చేసిన అంశానికి సంబంధఇంచినది. "చార్జెస్ ముఖ్యంగా సివిల్ సర్వీసెస్ కండక్ట్ రూల్స్‌కు విరుద్ధంగా కనిపించాయి. కానీ ప్రాక్టీస్‌లో అలాంటివి ఆమోదయోగ్యమే. ఉదాహరణకు, గవర్నమెంట్ వాహనాన్ని ప్రైవేట్ పనికి ఉపయోగించినప్పుడు చెల్లింపు చేయాలని రూల్ ఉంది. కానీ 30 ఏళ్ల కెరీర్‌లో ఎవరూ అలా చేయరు, అది సాధారణమే" అని వివరించారు.అయితే, ఆ ఫైల్‌ను చట్టపరమైన దృక్కోణం నుంచి మాత్రమే పరిశీలించి, యాక్షన్ సిఫార్సు చేశానని, ఇప్పుడు అది తప్పని గ్రహించానని ప్రవీణ్ ప్రకాష్ అన్నారు. "ప్రిన్సిపల్ సెక్రటరీ స్థాయిలో ఉన్న నాకు సమాజం ఎక్స్‌పెక్టేషన్ ఎథిక్స్, మొరాలిటీ లెన్స్‌తో ఫైల్‌లు పరిశీలించాలి. రోల్ రివర్సల్ టెస్ట్ అప్లై చేస్తే %–% ఆ చార్జెస్ నాపై ఉంటే న్యాయమా? %–% అని ఆలోచిస్తే, ఆ ప్రతిపాదనను తిరస్కరించాల్సింది" అని చెప్పారు. ఇలాంటి పరిస్థితే జాస్తి కృష్ణకిషోర్ కేసులో కూడా జరిగిందని, ఆ ఇద్దరికీ తన నిర్ణయాల వల్ల మానసిక, సామాజిక బాధలు కలిగాయని పశ్చాత్తాపం వ్యక్తం చేశారు. "ఏబీ వెంకటేశ్వరరావు , కృష్ణకిషోర్ లకు ఫోన్ చేసి సారీ చెప్పాను. కానీ మనిషి సామాజిక జీవి కాబట్టి, పబ్లిక్‌గా కూడా క్షమాపణలు చెబుతున్నాను. మీరు మీ మనసులో నన్ను క్షమించండి" అని భావోద్వేగంగా అన్నారు. ఢిల్లీలోని స్నేహితులు ఈ అపాలజీపై ప్రశ్నించగా, "ఇది నా స్వార్థపరమైన చర్య కాదు. వారి బాధలను తిరిగి తీసుకురాలేను, కానీ నా మనసు శుభ్రం చేసుకోవాలి. భవిష్యత్తులో నా కెరీర్ 2.0లో ఎథిక్స్, మొరాలిటీ లెన్స్‌తోనే నిర్ణయాలు తీసుకుంటాను" అని సమాధానమిచ్చారు.

## బుట్టా రేణుకాకు కష్టకాలమేనా

:మాజీ పార్లమెంటు సభ్యురాలు బుట్టా రేణుకను ఎమ్మిగనూరు ఇన్ ఛార్జి నుంచి తప్పించి వైసీపీ నాయకత్వం పెద్ద తప్పు చేసిందన్న విశ్లేషణలు వెలువడుతున్నాయి. అక్కడ ఆమెను కొనసాగించకుండా కర్నూలు పార్లమెంటు ఇన్ ఛార్జిగా నియమించడంతో బుట్టా రేణుక సామాజికవర్గం ఫ్యాన్ పార్టీకి రివర్స్ అయ్యే అవకాశాలున్నాయంటున్నారు. 2014లో వైసీపీ నుంచి బుట్టా రేణుక కర్నూలు పార్లమెంటు సభ్యురాలిగా గెలిచారు. అయితే అప్పట్లో వైసీపీ అధికారంలోకి రాకపోవడంతో ఆమె పార్టీ మారారు. టీడీపీలోకి వెళ్లినా ఆమెకు సరైన ప్రాధాన్యత లభించకపోవడంతో తిరిగి వైసీపీ చెంతకు చేరారు. మొన్నటి ఎన్నికల్లో బుట్టా రేణుకకు ఎమ్మిగనూరు అసెంబ్లీ టిక్కెట్ ను జగన్ ఇచ్చారు.అయితే మొన్నటి కూటమి గాలిలో బుట్టా రేణుక కూడా ఓటమి పాలయ్యారు. అయితే ఎమ్మిగనూరు, కర్నూలు జిల్లాలో ఎక్కువగా బుట్టా రేణుక సామాజికవర్గానికి చెందిన ఓటర్లు ఎక్కువగా ఉన్నారు. ఎమ్మిగనూరు నుంచి వచ్చే ఎన్నికల్లో తిరిగి పోటీ చేయాలని బుట్టా రేణుక అక్కడ కార్యాలయాన్ని ఏర్పాటు చేసుకుని పార్టీ క్యాడర్ కు అందుబాటులో ఉంటున్నారు. వచ్చే ఎన్నికల్లో ఖచ్చితంగా వైసీపీకి అనుకూలంగా మారుతుందని, అన్నీ అనుకున్నట్లు జరిగితే తాను ఎమ్మిగనూరు ఎమ్మెల్యే కావచ్చని బుట్టా రేణుక నిన్న మొన్నటి వరకూ భావించారు. కానీ ఒక్కసారిగా పార్టీ నాయకత్వం ఆమెను అక్కడి నుంచి తప్పించి కర్నూలు పార్లమెంటు నియోజకవర్గ ఇన్ ఛార్జిగా నియమించడంతో ఆమె నిరాశకు గురయ్యారు.

# వైసీపీని కార్నర్ చేస్తున్న జనసేనాని

**విజయవాడ, నవంబర్ 13,**

ఏపీలో ఆ మూడు పార్టీలు కలవడానికి..పవర్‌లోకి రావడానికి..కూటమి లాంగ్ లీవ్ స్లోగన్ బలంగా వినపడానికి ఆయనే కారణం. జనం మెచ్చిన నేతగా..హైందవ సేనానిగా..మీరా మీరా మీసం తెప్పే భగత్‌సింగ్‌లాగా..ఏపీ పాలిటిక్స్‌లో నిత్యం ఓ వెలుగు వెలుగుతున్నారు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్. ఆయన ఏం మాట్లాడిన..ఏ అంశం మీద రియాక్ట్ అయిన చర్చనీయాంశమే. లేటెస్ట్‌గా తిరుమల కల్తీ నెయ్యి ఎపిసోడ్‌పై పవన్ చేసిన ట్వీట్ వైరల్ అవుతోంది.శ్రీవారి లడ్డూ కోట్లాది మంది హిందువుల విశ్వాసానికి సంబంధించిందన్న పవన్..దర్యాప్తులో బయటపడుతున్న అంశాలపై ఆందోళన వ్యక్తం చేశారు. కల్తీ నెయ్యితో లడ్డూ తయారీ అనేది హిందూ సమాజాన్ని దిగ్భ్రాంతికి గురి చేస్తుందని..సనాతన పరిరక్షణ బోర్డు ఏర్పాటు చేయాల్సిందే అంటూ మరోసారి వాయిస్ రేజ్ చేశారు. తిరుపతి లడ్డూ కేవలం తీపి పదార్థం కాదని..అది ఒక భక్తి భావన, ఆధ్యాత్మిక భావోద్వేగం అంటూ సెన్సేషనల్ ట్వీట్ చేశారు. లడ్డూ కానీ తిరుమల పవిత్రతను కానీ కాపాడాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు పవన్.తిరుమల లడ్డూ ఇష్యూపై దర్యాప్తు స్పీడప్ అయింది. కీలక వ్యక్తుల దర్యాప్తు వేళ..పవన్ ట్వీట్ చేయడం సమ్‌థింగ్ స్పెషల్‌గా మారింది. అయితే తిరుమల కల్తీ నెయ్యి ఎపిసోడ్ అందరి వేళ్లు..అప్పటి ప్రభుత్వంపై, గత టీడీపీ పాలకులవైపే చూపిస్తున్నాయి. ఓవైపు సిట్ టీమ్ దర్యాప్తు డిటేయిల్స్..న్యూస్ హెడ్‌లైన్‌గా మారగా..వైసీపీ కార్నర్ అవుతోంది. ఇప్పటికే అప్పటి టీటీడీ ఈవో ధర్మారెడ్డి విచారణకు హాజరవగా..టీటీడీ మాజీ ఛైర్మన్ వైవీ సుబ్బారెడ్డికి సిట్ నుంచి పిలుపురావడం కలకలం రేపుతోంది.సేమ్‌టైమ్ ధర్మారెడ్డి అప్రూవర్‌గా మారి వాంగ్మూలం ఇచ్చారన్న ప్రచారం నడుస్తోంది. సరిగ్గా ఇదే టైమ్‌లో పవన్ రియాక్ట్ అవడం అంటే..గత ప్రభుత్వంపై మరోసారి అటాక్‌కు దిగినట్లేనన్న టాక్ వినిపిస్తోంది.

హిందుత్వ ఎజెండాతోనే పవన్ ట్వీట్ చేసినా..అది పూర్తిగా వైసీపీ తీరును ఎండగట్టేలా..హిందువుల మనసు గెలుచుకునేలా ఉందన్న గుసగుసలు వినిపిస్తున్నాయి.మరోవైపు





ఇప్పటికే వరుస కేసులు, నేతల అరెస్టులతో వైసీపీ ఉక్కిరిబిక్కిరి అవుతోంది. లేటెస్ట్‌గా నకిలీ లిక్కర్ కేసులో మాజీ మంత్రి జోగి రమేష్ అరెస్ట్ అయ్యారు. ఇక తర్వాత ఎవరు అనే చర్చ మొదలైంది. అయితే ఈసారి వైసీపీ సీనియర్ నేత పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పేరును ప్రస్తావిస్తున్నారు కూటమి నేతలు. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పెద్దిరెడ్డిని గట్టిగానే టార్గెట్ చేశారన్న ప్రచారం సాగుతోంది.చిత్తూరు జిల్లాలో పెద్దిరెడ్డి ఆక్రమించిన అటవీ భూముల ఫొటోలను తీసినట్లు మొన్న క్యాబినెట్ భేటీలో చెప్పుకొచ్చారు. పెద్దిరెడ్డి లెక్కలన్నీ తీస్తున్నామని కూడా పవన్ అన్నట్లు తెలుస్తోంది. అయితే పవన్ కల్యాణ్ ఎవరిపై వ్యక్తిగతంగా టార్గెట్ చేయరు. కానీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి పెద్దిరెడ్డిని నిన్ను వదలా అంటున్నారు.నిజానికి పెద్దిరెడ్డి, చంద్రబాబుకు మధ్య ఏళ్ల నాటి వైరం ఉందంటారు. కానీ సీబీఎన్ రాజకీయ ప్రత్యర్థిపై పవన్ ఫోకస్ పెట్టడం చర్చనీయాంశంగా మారుతోంది. 2024 ఎన్నికల్లో పిఠాపురంలో పవన్‌ను ఓడించేందుకు పెద్దిరెడ్డి ఫ్యామిలీ..

ఎస్పెషల్‌గా ఎంపీ మిథున్ రెడ్డి ప్రయత్నం చేశారని గుర్తు చేస్తున్నారు.ఎన్నికల ప్రచారంలో కూడా పవన్ మిథున్‌రెడ్డి పేరును ప్రస్తావించారు. ఆ తర్వాత పవన్ గెలిచారు. కూటమి అధికారంలోకి వచ్చింది. ఏరి కోరి అటవీ శాఖను తీసుకున్నారు పవన్. పెద్దిరెడ్డి లెక్క తేల్చడానికి పవన్ అటవీశాఖను తీసుకున్నారన్న ప్రచారం కూడా ఉంది. ఆ ప్రచారానికి తగ్గట్టుగా ఇప్పుడు దూకుడు కనిపిస్తోంది. ఇలా ఆల్ రౌండర్‌గా టీమ్ కూటమిని ఎప్పుడూ లైమ్‌లైట్‌లో ఉంచుతున్నారు సేనాని. ఆయన దూకుడు..అంతకు మించి వ్యూహం..కూటమికి ఇంకెంత అడ్వాంటేజ్‌గా మారుతుందో చూడాలి మరి.

# కాపులప్పాడులో ఐటీ క్యాంపస్

విశాఖపట్నంలోని కాపులుప్పాడలో మరో అత్యాధునిక ఐటీ క్యాంపస్ ఏర్పాటుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అనుమతి మంజూరు చేసింది. క్వార్బ్ టెక్నోసాఫ్ట్ లిమిటెడ్ ఈ ఐటీ క్యాంపస్‌ను ఏర్పాటు చేయనుంది. ఈ ప్రాజెక్టు కోసం సంస్థ సుమారు రూ. 115 కోట్లు పెట్టుబడి రానుంది. ఈ క్యాంపస్ ద్వారా ప్రత్యక్షంగా 2 వేల మందికి ఉపాధి, ఉద్యోగావకాశాలు లభించనున్నాయి.ఈ కొత్త క్యాంపస్‌లో అడ్వాన్స్‌డ్ డిజిటల్ ఇంజినీరింగ్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ , మెషిన్ లెర్నింగ్ క్లౌడ్ కంప్యూటింగ్, సైబర్ సెక్యూరిటీ వంటి కీలక విభాగాలపై దృష్టి సారించనున్నారు. ప్రభుత్వం ఈ సంస్థకు ఎకరం రూ. కోటి చొప్పున, మొత్తం 4ఎకరాల భూమిని కేటాయిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.క్వార్బ్ టెక్నోసాఫ్ట్ లిమిటెడ్ సంస్థ రెండేళ్లలో క్యాంపస్ తొలి దశ కార్యకలాపాలను ప్రారంభించాలని, అలాగే మొత్తం ప్రాజెక్టును ఐదేళ్లలో పూర్తి చేయాలని ఏపీ ప్రభుత్వం ఆదేశించింది. ఏపీ ఐటీ అండ్ జీసీసీ పాలసీ 4.0 ప్రకారం ఈ సంస్థకు అవసరమైన అన్ని ప్రోత్సాహకాలను అందించాలని ప్రభుత్వం ఉత్తర్వుల్లో పేర్కొంది. ఈ ఉత్తర్వులను ఐటీ, ఎలక్ట్రానిక్స్ విభాగం కార్యదర్శి కాటమనేని భాస్కర్ జారీ చేశారు. తదుపరి చర్యలు తీసుకోవాలని టీఎస్ ఎండీ మరియు ఏపీఐఐసీ ఎండీలకు ప్రభుత్వం ఆదేశాలు ఇచ్చింది.విశాఖలో 1.35 లక్షల కోట్లతో గూగుల్ కు చెందిన అనుబంధ సంస్థ
ప్రపంచంలోనే అతిపెద్ద ఏఐ డేటా సెంటర్ ఏర్పాటు చేయడానికి ఏపీ ప్రభుత్వంతో ఇటీవల ఒప్పందం చేసుకుంది. ఆపై మరో కంపెనీ సైతం దాదాపు 80 వేల నుంచి లక్ష కోట్ల వరకు ఇన్వెస్ట్ చేయడానికిముందుకొచ్చింది. ఈ మేరకు ఏపీ ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపింది. పలు ప్రముఖ ఐటీ కంపెనీలు విశాఖలో ఐటీ క్యాంపస్, డేటా సెంటర్లు ఏర్పాటు చేయడాని రాష్ట్ర ప్రభుత్వంతో చర్చలు జరిపి ఒప్పందాలు




చేసుకుంటున్నాయి. దాంతో కొంత కాలానికే డేటా సెంటర్ల హబ్‌గా విశాఖ రూపురేఖలు మారిపోనున్నాయని టెక్ నిపుణులు అంచనా వేస్తున్నారు. క్వార్బ్ టెక్నోసాఫ్ట్ లిమిటెడ్ సంస్థ రెండేళ్లలో క్యాంపస్ తొలి దశకార్యకలాపాలను ప్రారంభించాలని, అలాగే మొత్తం ప్రాజెక్టును ఐదేళ్లలో పూర్తి చేయాలని ఏపీ ప్రభుత్వం ఆదేశించింది. ఏపీ ఐటీ అండ్ జీసీసీ పాలసీ 4.0 ప్రకారం ఈ సంస్థకు అవసరమైన అన్ని ప్రోత్సాహకాలనుఅందించాలని ప్రభుత్వం ఉత్తర్వుల్లో పేర్కొంది. ఈ ఉత్తర్వులను ఐటీ, ఎలక్ట్రానిక్స్ విభాగం కార్యదర్శి కాటమనేని భాస్కర్ జారీ చేశారు. తదుపరి చర్యలు తీసుకోవాలని టీఎస్ ఎండీ మరియు ఏపీఐఐసీ ఎండీలకు ప్రభుత్వంఆదేశాలు ఇచ్చింది. ఆపై మరో కంపెనీ సైతం దాదాపు 80 వేల నుంచి లక్ష కోట్ల వరకు ఇన్వెస్ట్ చేయడానికి ముందుకొచ్చింది. ఈ మేరకు ఏపీ ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపింది. పలు ప్రముఖ ఐటీ కంపెనీలు
విశాఖలో ఐటీ క్యాంపస్, డేటా సెంటర్లు ఏర్పాటు చేయడాని రాష్ట్ర ప్రభుత్వంతో చర్చలు జరిపి ఒప్పందాలు చేసుకుంటున్నాయి. దాంతో కొంత కాలానికే డేటా సెంటర్ల హబ్‌గా విశాఖ రూపురేఖలు మారిపోనున్నాయని టెక్ నిపుణులు అంచనా వేస్తున్నారు.


# విడుదల రజనీకి వరుస కష్టాలు



విడదల రజిని.. వైసీపీ హయాంలో ఆరోగ్యశాఖ మంత్రిగా పనిచేసిన ఆమె. అప్పట్లో ఓ రేంజ్‌లో హవా నడిపించారు. చిలకలూరిపేటలో మొదటిసారి ఎమ్మెల్యేగా పోటీ చేసి గెలిచిన తర్వాత సీనియర్లను కాదని మంత్రిఅయిన ఈ మహిళా నేత..2024లో మరొక నియోజకవర్గం పోటీ చేసి దారుణంగా ఓడిపోయారు.ఆ తర్వాత తిరిగి సొంత నియోజకవర్గం చిలకలూరిపేటకు వచ్చారు. అప్పటి నుంచి ఆమెకు అన్నీ సవాళ్లేఎదురవుతున్నాయి. ఓవైపు రాజకీయ ప్రత్యర్థుల నుంచి ఇబ్బందులను ఫేస్ చేస్తున్న ఆమె.. మరోవైపు కేసులు, అవినీతి ఆరోపణలు..ఒకదాని తర్వాత మరోక ఇష్యూతో తీవ్ర విమర్శల పాలవుతున్నారు. సేమ్‌టైమ్‌మొన్నటి ఎన్నికల్లో ఓడిపోయినప్పటి నుంచి ఆమె ఫ్యామిలీ మెంబర్స్, తన పీఏలపై కూడా అలిగేషన్స్ ఎక్కువయ్యాయి.

విడదల రజిని గుంటూరు పశ్చిమ నుంచి పోటీ చేసి ఓడిన తర్వాత సొంత ఇంటిలో కుంపట్లు మొదలయ్యాయి. రజని మరిది గోపి, పీఏ రామకృష్ణ మీద అనేక ఆరోపణలు వచ్చాయి. ఈ నేపథ్యంలో చిలకలూరిపేటను
గోపిచూసుకుంటాడు అనే ప్రచారం జరిగింది. ఇప్పటికే అవినీతి ఆరోపణలు నేపథ్యంలో కుంటుబం రెండుగా విడిపోయందన్న గుసగుసలు వినిపిస్తున్నాయి.ఇక ఫ్యామిలీలో విభేదాలు, అవినీతి ఆరోపణలు, కేసుల సంగతి అలాఉంటే..రాజకీయంగా అత్యంత క్లిష్ట పరిస్థితులను ఫేస్ చేస్తున్నారు విడదల రజిని. మొన్నటి వరకు వైసీపీలో ఉన్న ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్ టీడీపీలో చేరిపోయారు. అటు ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు వర్గం..ఇటుమర్రి వర్గం..మరోవైపు పుల్లారావు ఇలా మూడు దిక్కుల నుంచి విడదలను పొలిటికల్‌గా కార్నర్ చేస్తున్నారట. అయితే చిలకలూరిపేట నుంచి పోటీ చేయాలంటే ఆ ముగ్గుర్ని తట్టుకొని నిలబడే నేతేవరు లేరట. అందుకేవిడదల రజినినే కంటిన్యూ అవుతున్నారని అంటున్నారు.చిలకలూరిపేట అంటేనే కమ్మ సామాజిక వర్గం ఎక్కువ ఉండే సెగ్మెంట్. అలాంటి నియోజకవర్గంలో బీసీ మహిళా పోటీ చేసి గెలిచింది. కానీ సామాజిక వర్గాలపరంగా అక్కడా ఇప్పటికే చుక్కెదురే అవుతుంది. 2019 ఎన్నికల్లో తనని ఓడించేందుకు ప్రయత్నాలు జరిగాయని, మర్రి రాజశేఖర్, లావు శ్రీ కృష్ణ దేవరాయలు ఓడించేందుకు ప్రయత్నం చేశారని గతంలోనే జగన్‌కుచెప్పుకున్నారు విడదల. ఇప్పుడా ఇద్దరు నేతలు టీడీపీలో ఉన్నారు.అయితే చిలకలూరిపేట ఇంచార్జ్‌గా ఉన్న మాజీ మంత్రి విడదల రజినిని రేపల్లెకు మారుస్తారనే ప్రచారం జరుగుతోంది. పేటలో రజినిపై క్యాడర్‌లోఅసంతృప్తి ఎక్కువగా ఉందని అంటున్నారు. వరుస ఇష్యూస్ నేపథ్యంలో రజినిని చిలకలూరిపేట నుంచి..రేపల్లెకు మారుస్తారంటూ గాసిప్స్ చక్కర్లు కొడుతున్నాయి. ప్రస్తుతం రేపల్లె ఇంచార్జ్‌గా ఈవూరి గణేష్ ఉన్నారు.సీనియర్ నేత మోపిదేవి వెంకటరమణను కాదని గణేష్‌కు టికెట్ ఇస్తే, ఎన్నికల్లో ఓడిన తర్వాత ఆయన పార్టీని పెద్దగా పట్టించుకోవడం లేదట.దీంతో రజినిని రేపల్లెకు మార్చి చిలకలూరిపేటకు కొత్తవారిని తీసుకొస్తారనే
టాక్ వినిపిస్తోంది. పొన్నూరులో కూడా ప్రస్తుతం సరైన ఇంచార్జ్ లేరన్న వాదన వినిపిస్తోంది. దీంతో రజినిని అక్కడికి మార్చినా ఆశ్చర్యపోవాల్సిన అవసరం లేదని అంటున్నారు. త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలుజరగనున్న నేపథ్యంలో ఇంచార్జ్‌ను మార్చాలని కొంతమంది వైసీపీ నేతలు అధిష్టానానికి ఫిర్యాదు చేశారట. దీంతో రజనిని మార్చి మరొక నియోజకవర్గంకు పంపుతారా లేక చిలకలూరిపేటకే పరిమితం చేస్తారా అనేది వేచిచూడాలి.

## అనుభవించు రాజా : దేశం మొత్తం జనం చేస్తున్న అప్పుల్లో.. సగం ఏపీ, తెలంగాణ వాళ్లేవే..!




అప్పుల ఊబిలో తెలుగు రాష్ట్రాల ప్రజలు అగ్రస్థానంలో ఉన్నట్లు వస్తున్న రిపోర్టులు ఆందోళన కలిగిస్తున్నాయి. డెట్ టూ జీడీపీ రేషియో కొన్ని రాష్ట్రాల్లో ఎక్కువగా ఉన్నట్లు చెబుతున్న రిపోర్టులు వాస్తవ ఆందోళనకర పరిస్థితులకు అద్దం పడుతున్నాయి.

తాజా డేటా ప్రకారం అత్యధిక లోన్స్ భారం ఆంధ్రప్రదేశ్ ప్రజల్లో ఉన్నట్లు తేలింది. అప్పుల్లో ఏపీ అన్ని రాష్ట్రాలను వెనక్కి నెట్టి ముందంజలో నిలిచిందని ఈ డేటా చెబుతోంది. ఇక్కడి ప్రజలు మిగిన రాష్ట్రాల్లో జనం కంటే ఎక్కువ రుణ భారం మోస్తున్నారని.. అత్యధికంగా అప్పులపై ఆధారపడి ఒత్తిడిలో జీవిస్తున్నారని సెంట్రల్ స్టాటస్టిక్స్ ఆఫీసు వెల్లడించింది. దీని తర్వాత తెలంగాణ, కేరళ రాష్ట్రాల్లోని ప్రజలు ఎక్కువ రుణ భారంతో ఉన్నారని తేలింది. ఉత్తర, సెంట్రల్ ఇండియా కంటే సౌత్ ఇండియా ప్రజలే ఎక్కువ రుణాల్లో కూరుకుపోయినట్లు డేటా వెల్లడించింది.

ఈ రాష్ట్రాలు ఎక్కువ వృద్ధితో అభివృద్ధి చెందుతున్నందున ఇక్కడి ప్రజలు సులభంగా రుణాలు పొందటంతో పాటు వాటిని సునాయాసంగా చెల్లించగలుగుతున్నట్లు నిపుణులు అంటున్నారు. ఏపీలో దాదాపు 43.7 శాతం మంది అప్పుల్లో ఉండగా.. తెలంగాణలో 37.2 శాతం మంది రుణ భారాన్ని మోస్తున్నారు. మూడో స్థానంలో ఉన్న కేరళ 29.9 శాతం, తమిళనాడులో 29.4 శాతం, కర్ణాటకలోని 23 శాతం మంది అప్పుల్లో జీవిస్తున్నట్లు అధికారిక లెక్కలు చెబుతున్నాయి. అయితే అనధికారికంగా ఈలెక్కలు ఇంకా ఎక్కువే ఉండొచ్చని నిపుణులు అంటున్నారు. ఢిల్లీలో 3.2 శాతం, ఛత్తీస్గఢ్ లో 6.5 శాతం మంది మాత్రమే రుణాలు కలిగి ఉన్నట్లు తేలింది. ఆర్థికపరమైన ఇబ్బందులే ప్రజల్లో పెరుగుతున్న అప్పులకు కారణంగా వెల్లడైంది. పరిస్థితులను ఎదుర్కోవటానికి అప్పులు చేయాల్సి వస్తోందని కానీ ఈ పరిస్థితి ఆర్థికంగా ఇబ్బందులు మరింత పెంచుతుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. దక్షిణాది రాష్ట్రాల ప్రజలకు తలసరి ఆదాయం కూడా ఎక్కువగానే ఉంది. అందుకే ఈ ప్రాంతంలోని ప్రజలకు ఖర్చుచేసేందుకు చేతిలో డబ్బు కూడా ఎక్కువేనని నిపుణులు చెబుతున్నారు.

అప్పులతో పాటు దక్షిణాది రాష్ట్రాల్లో ప్రజలు డిపాజిట్ల విషయంలోనూ దూసుకుపోతున్నట్లు గణాంకాలు వెల్లడించాయి. ఈ రుణాలు తీసుకోవడానికి గల ఉద్దేశ్యం ఏంటనే విషయం తెలిస్తే దక్షిణాది కుటుంబాల్లో రుణభారం ఎందుకు ఎక్కువగా ఉందనే వాస్తవాలు వెలుగులోకి వస్తాయని నిపుణులు చెబుతున్నారు.

## ఇదేం ఖర్మరా బాబూ :

### ద్రవ్యోల్బణం తగ్గినా ప్రజలకు ఖర్చులు తగ్గట్లే.. ఎందుకంటే..?




అక్టోబర్ నెలలో దేశంలో చరిత్రాత్మక రీతిలో ద్రవ్యోల్బణం ఏకంగా 0.25 శాతానికి తగ్గింది. కానీ ఇది అందరికీ ఒకే తరహా ఊరటనివ్వలేకపోయింది. షాపింగ్ బిల్లులు చూస్తే.. ప్రతి కుటుంబం ఒక "స్ప్లిట్ స్క్రీన్" అనుభవం చూస్తోంది. ఈ క్రమంలో కొన్ని వస్తువుల రేట్లు చవకగా మారగా.. మరికొన్ని అవసరాల ధరలు మాత్రం పెరుగుతూనే ఉన్నట్లు తేలింది. దీంతో ద్రవ్యోల్బణం తగ్గినా గృహ ఖర్చుల విషయంలో రిలీఫ్ రాలేదని సగటు మధ్యతరగతి వేతన జీవి ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు.ఆహార పదార్థాల్లో విభిన్న ధోరణి స్పష్టంగా కనిపించింది. శీతాకాలం కూరగాయలైన పాలకూర, ముల్లంగి లాంటి ఆకుకూరలు రెండుశాతం వరకు పెరిగాయి. సీజన్ ఫేవరెట్ అయిన బఠాణీలు 12 శాతానికి పైగా పెరుగుదలను చూశాయి. అలాగే మాంసం, గుడ్ల ధరలు కూడా స్వల్పంగా పెరిగాయి. అయితే పండ్ల రేట్లు మాత్రం విభిన్నంగా ఉన్నాయి.. అనాసపండు 6.1 శాతం పెరిగినా, ఆపిల్ ధర దాదాపు 10 శాతం పడిపోయి ప్రజలకు తాత్కాలిక ఉపశమనం ఇచ్చింది.వంటనూనెలు మాత్రం బలమైన రేట్ల తగ్గింపులను అందించాయి. ఆవాలు, వేరుశనగ నూనెలతో పాటు రిఫైన్డ్ ఆయిల్స్ కూడా స్వల్పంగా తగ్గాయి. దీంతో ఏడాది పొడవునా ధర తగ్గింపు ధోరణిని కొనసాగించాయి. ఇదే క్రమంలో చక్కెర ధరలు పెద్దగా మారలేదు. కాఫీ, టీ రేట్లు కూడా స్థిరంగానే ఉన్నాయి.

### పర్సనల్ కేర్ వస్తువులు తగ్గలే..

షాంపూ, హెయిర్ ఆయిల్, బ్యూటీ పార్లర్ సర్వీసులు స్వల్పంగా పెరిగాయి. 0.3 శాతం పెరుగుదల చిన్నదిగా కనిపించినప్పటికీ.. నెలవారీ ఖర్చులు పెరుగుతున్న అనుభూతికి కూడా కారణమవుతోంది.

### డ్యూరబుల్ వస్తువుల పరిస్థితి..


కార్ల రేట్లు 6.9 శాతం, టూవీలర్ల ధరలు 4.5 శాతం పడిపోయాయి. జీఎస్టీ రేటు తగ్గింపుతో వినియోగదారులకు మంచి ఊరట లభించిందని చెప్పుకోవచ్చు. ఇక టీవీలు, వాషింగ్ మెషీన్లు, ఫ్రీజర్లు కూడా చవకగా మారాయి. అయితే బంగారం 12.5 శాతం, వెండి 21.7 శాతం పెరిగి ఆభరణాల ఖర్చులు మళ్లీ భారీగా పెరిగాయి.

### ఇంటి అద్దెలు.. కరెంట్ బిల్లుల పరిస్థితి..

ఇళ్ల అద్దెలు 0.9 శాతం పెరగగా, విద్యుత్.. ఎల్పీజీ ధరలు యథాతథంగా ఉన్నాయి. గృహ సహాయక సేవలు, రిపేర్ల ఖర్చులు మాత్రం నెమ్మదిగా మెరుగుపడి ద్రవ్యోల్బణ ప్రభావాన్ని మసకబార్చాయి.

మ్నొత్తానికి చెప్పుకోవటానికి ద్రవ్యోల్బణం చరిత్రాత్మకంగా అత్యల్పాలకు తగ్గినా.. ప్రజల రోజువారీ జీవితాల్లో ఆ ఉపశమనం సమానంగా పంచబడలేదని గణాంకాలు స్పష్టంగా తెలియజేస్తున్నాయి. రేట్ల తగ్గుదలతో పరిస్థితులు ఒకపక్క ఉపశమనం కలిగించినప్పటికీ మరోపక్క మెల్లమెల్లగా పెరుగుతున్న రేట్లు తమకు ఎలాంటి బెనిఫిట్ ఇవ్వటం లేదని ప్రజలు వాపోతున్నారు.

# గం'జాయ్' ఊబి



ఆనందంలో ఓలలాడుతామనే అపోహో, ఉత్సుకతో.. సామర్థ్యం పుంజుకుంటుందన్న అత్యాశో, తోటివారి ప్రోద్బలమో.. కారణమేదైనా మనదగ్గర గంజాయి వాడకం ఎక్కువైందన్న మాట వాస్తవం. ముఖ్యంగా యువత దీనికి బాగా లొంగిపోతున్నారు. కాలేజీ విద్యార్థుల్లో 6 నుంచి 30 శాతం మంది దీని రుచికి మరిగినవారేనని అధ్యయనాలు చెబుతున్నాయి. పరిస్థితి ఇలాగే కొనసాగితే దేశ భవిత మత్తులో మునిగిపోయినట్టే.

కౌమార, యవ్వన దశలో మెదడులో చాలా మార్పులు జరుగుతుంటాయి. ఇది 25 ఏళ్ల వరకూ వృద్ధి చెందుతూనే వస్తుంది మరి. యువతీ యువకులుగా మారుతున్న క్రమంలో విద్య, ఉద్యోగ, సమాజ పరంగా సవాళ్లను ఎదుర్కోవాల్సిన తరుణంలో తప్పటడుగు వేస్తే జీవితం గాడి తప్పుతుంది. ఇలాంటి సమయంలో మెదడును లోబరచుకునే గంజాయి వలలో చిక్కితే ఇంకేమైనా ఉందా? చిన్న వయసులో దీని ప్రభావం మరింత ఎక్కువగా పడుతుంది. కొద్దిగా వాడినా దీర్ఘకాలం దుష్ప్రభావాలు వెంటాడుతూ వస్తాయి. అయితే మనదగ్గర సగటున 18.4 ఏళ్లలోనే గంజాయికి అలవడుతుండటం దురదృష్టకరం.

### సమస్యల వల

గంజాయి మూలంగా మెదడులో భావోద్వేగాలను అదుపులో ఉంచే అమిగ్దల.. పనులను చేయటానికి, నిర్ణయాలు తీసుకోవటానికి తోడ్పడే ప్రిఫ్రాంటల్ కార్టెక్స్ భాగాల ఎదుగుదల బాగా కుంటుపడుతుంది. ఇది రకరకాల సమస్యలకు దారితీస్తుంది.

**ఏకాగ్రత దెబ్బతినటం:** గంజాయి మత్తులో ఉన్నప్పుడు ఆలోచనలు కోటలు దాటుతుంటాయి. ఏవేవో గొప్ప గొప్ప కార్యాలు చేస్తామని కోతలు కోస్తుంటారు. కానీ వాస్తవం వేరు. ఏకాగ్రత కొరవడటం వల్ల చదువులు దెబ్బతింటూ వస్తుంటాయి. మిగతావారి కన్నా తక్కువ మార్కులతోనే సరిపెట్టుకోవాల్సి వస్తుంది. లక్ష్యం కోసం పోరాడే, పాటుపడే గుణం కోల్పోవచ్చు. ఫలితంగా ఉద్యోగ, వ్యాపారాల్లో రాణించలేక దిగువ స్థాయిలోనే ఉండిపోతారు.

**అనుచిత సాహసాలు, ప్రమాదాలు:** మెదడులో కార్యనిర్వాహక, కదలికలను నియంత్రించే వ్యవస్థలు ప్రభావితం కావటం వల్ల నిర్ణయాలు తీసుకునే శక్తి సన్నగిల్లుతుంది. దీంతో అనుచిత పనులకు, సాహసాలకు ఒడిగడుతుంటారు. ప్రమాదాల బారినపడుతుంటారు. గంజాయి వాడేవారికి రోడ్డు ప్రమాదాల ముప్పు 8-9 రెట్లు ఎక్కువ. అనుచిత లైంగిక కార్యకలాపాలకూ పాల్పొడొచ్చు. ఫలితంగా ఇన్ఫెక్షన్లు, అవాంఛిత గర్భాలు రావొచ్చు.

**మానసిక సమస్యలు:** గంజాయి వ్యసనం ఆందోళన, కుంగుబాటు, ఆత్మహత్య ఆలోచనలనూ ప్రేరేపిస్తుంది. మానసిక బలహీనతకూ దారితీస్తుంది.

**తీవ్ర జబ్బులు:** గంజాయిని పొగ రూపంలో తీసుకుంటే సిగరెట్ల మాదిరిగానే గుండెజబ్బు, పక్షవాతం, క్యాన్సర్ల ముప్పు పెరుగుతుంది. ఆకు, పువ్వు భాగాల్లో ఉండే ఫంగస్, రసాయనాలు గాలి గదుల లోపలి పైపొర మీద నేరుగా ప్రభావం చూపుతాయి. ఇది బ్రాంకైటిస్, ఆస్థమా వంటి జబ్బులకూ దారితీస్తుంది. గంజాయితో ఊపిరితిత్తి క్యాన్సర్ ముప్పు 1.5 రెట్లు ఎక్కువగా ఉంటుండటం గమనార్హం.

**ఇతర దురలవాట్లు:** గంజాయి మూలంగా ఇతర మాదకద్రవ్యాల అలవాటూ కావొచ్చు. ఇది మరింత ప్రమాదకరం.

### నమిలి తీసుకుంటే మరింత ప్రమాదం

ఇప్పుడు చాక్లెట్లు, బ్రౌనీస్, కేక్స్, పకోడీల రూపంలోనూ గంజాయిని తీసుకుంటున్నారు. ఇదింకా ప్రమాదకరం. నమిలి తిన్నట్టయితే ఒంట్లో ఎక్కువసేపు ఉంటుంది. అతిగానూ తీసుకునే ప్రమాదముంది. పొగ రూపంలోని గంజాయి నిమిషాల్లోనే మెదడు మీద ప్రభావం చూపుతుంది. అదే చాక్లెట్ల రూపం లోనైతే అరగంట నుంచి గంట వరకూ పట్టొచ్చు. దీంతో ప్రభావమేమీ చూపటం లేదని ఎక్కువెక్కువగా తీసుకుంటారు.

### బయట పడేయొచ్చు

గంజాయి వ్యసనం నుంచి బయటపడేసే మార్గం లేకపోలేదు. అనుమానం వచ్చిన వెంటనే మానసిక నిపుణులను సంప్రదించాలి. ఇది చాలా ముఖ్యం. ఆయా లక్షణాలను బట్టి వ్యసనానికి లోనయ్యారో, లేదో గుర్తిస్తారు. ఏ వయసులో ఆరంభించారు? ఎంత మొత్తం తీసుకుంటున్నారు? ప్రవర్తనలో వచ్చిన మార్పులేంటి? దుష్ప్రభావాలు, మానసిక సమస్యలు ఎప్పుడు మొదలయ్యాయి? అనేవి నిశితంగా విశ్లేషిస్తారు. ప్రస్తుత మానసిక స్థితిని బట్టి మెదడు ఎంతవరకు ప్రభావితమైందో అంచనా వేస్తారు. వీటన్నింటి ఆధారంగా చికిత్సను నిర్ణయిస్తారు.

ముందుగా అవగాహన కలిగించేలా, మూడ్ మెరుగుపడేలా కౌన్సెలింగ్ ఇస్తారు. ప్రతికూల భావనల నుంచి మనసును మళ్లించి, భావోద్వేగాలను నియంత్రణలో ఉంచుకోవటానికి తోడ్పడే పద్ధతులను, వ్యూహాలను నేర్పిస్తారు.

ఏడీహెచ్డీ, సాహసాలకు ఒడిగట్టే స్వభావం వంటి ఇతరత్రా ప్రవర్తన సమస్యలేవైనా ఉన్నట్టయితే వాటికీ చికిత్స చేస్తారు.

గంజాయిని మానేసినప్పుడు మొదట్లో కొన్ని వారాల పాటు విత్డ్రాయల్ లక్షణాలు కనిపిస్తుంటాయి. ఇవి రెండు వారాల వరకూ తీవ్రంగా ఉంటాయి. అందువల్ల వీటిని తగ్గించటానికి సంతోషాన్ని కలిగించే మందులు అవసరమవుతాయి. తాము చేసే పనులతోనే ఆనందాన్ని పొందే గుణం అలవడే వరకూ వీటిని వేసుకోవాల్సి ఉంటుంది.

కౌన్సెలింగ్, మందులతోనే చాలావరకూ బాగుపడే అవకాశముంది. అయితే దీన్ని ఏదో ఒకరోజు సమస్యగా భావించరాదు. దీర్ఘకాలిక జబ్బు మాదిరిగా ఎక్కువకాలం చికిత్స అవసరమని గుర్తించాలి. సమస్య మరీ తీవ్రంగా ఉన్నవారిని కొద్దికాలం ఆసుపత్రిలో చేర్చి, చికిత్స చేయాల్సి వస్తుంది.

### లోబరచుకుంటుంది జాగ్రత్త


పొగ, మద్యం మాదిరిగానే గంజాయి కూడా వ్యవసనానికి దారితీస్తుంది. దీనికి కారణం మెదడును ఉత్తేజితం చేసే డెల్టా-9-టెట్రాహైడ్రోకెన్నబినాల్ రసాయనం. ఇది డొపమిన్ వంటి రసాయనాల విడుదలను ప్రేరేపించి, కృత్రిమ ఆనందాన్ని కలిగిస్తుంది. దాని కోసం తహతహలాడేలా చేస్తుంది. ఏం చేసైనా దాన్ని పొందాలనే కోరిక కలగజేస్తుంది. ఇదే వ్యసనం. చిన్న వయసులో గంజాయి రుచికి అలవడితే వ్యసనంగా మారే అవకాశం రెండు రెట్లు ఎక్కువ!

### అలవాటును అనుమానించేదెలా?

హఠాత్తుగా కొత్త కొత్త పరిచయాలు ఏర్పడటం
ఫోన్లో రహస్యంగా, అర్ధరాత్రుల్లో చాటింగ్
శుభ్రతను పట్టించుకోకపోవటం, మురికి దుస్తులను ధరించటం
ఎక్కువగా చిరాకు పడటం, కోపం తెచ్చుకోవటం
గతంలో ఇష్టమైన పనుల మీద ధ్యాస పెట్టకపోవటం
రాత్రనకా పగలకనకా ఎక్కువసేపు స్నేహితులతోనే ఉండిపోవటం
తరచూ ఎర్రబడిన కళ్లతో కనిపించటం
కళ్లు మగతగా, మూతపడినట్టుగా అనిపించటం
దుస్తులు కుళ్లిపోయినట్టుగా ఒకమాదిరి వాసన వేయటం
చర్మం మీద నూనె, టింక్చర్ రాసుకున్నట్టుగా మరకలు
చాటింగ్లో షాటర్, డంబ్ వంటి సంకేత పదాలు వాడటం
అసాధారణ మతిమరుపు.
జేబుల్లో, బ్యాగుల్లో పైపులు, లైటర్లు, రోలింగ్ పేపర్ల వంటివి ఉండటం
వేళకాని వేళ ఇంటికి రావటం
మామూలుగా కన్నా అతిగా తినటం
చేతికిచ్చిన డబ్బుకు లెక్క చెప్ప లేకపోవటం, డబ్బులు దొంగిలించటం
కొన్నిసార్లు పెద్దమొత్తంలో డబ్బు ఖర్చుపెట్టటం.
బ్యాంకు ఖాతా లేదా కార్డుల ద్వారా ఎక్కువగా లావాదేవీలు జరగటం.

ఇలాంటివి గమనిస్తే తల్లిదండ్రులు వెంటనే అనుమానించాలి. వారితో మనసు విప్పి మాట్లాడాలి. అలాగని తగాదా పెట్టుకోవద్దు. అన్నింటికన్నా ఇల్లే సురక్షితమైందనే వాతావరణం సృష్టించాలి. తప్పుడు పనులు చేస్తే జైలు ఊచలు లెక్కపెట్టాల్సి వస్తుందని అవగతమయ్యేలా చూడాలి. వారు ఎదుర్కొంటున్న సమస్యలేంటో తెలుసుకోవాలి. వాటిని పరిష్కరించటానికి గంజాయి మార్గం కాదని నచ్చజెప్పాలి. నలుగురితో కలవటానికి, ధైర్యంగా మెలగటానికి అది అవసరం లేదని అర్థమయ్యేలా చెప్పాలి. పార్టీల్లో, వేడుకల్లో సంగీతం వింటూ, డ్యాన్స్ చేస్తూ, రుచికరమైన వంటకాలు తింటూ కూడా ఆనందాన్ని పొందొచ్చని.. ఇందుకు మాదక ద్రవ్యాలు మార్గం కాదనే సంగతిని బలంగా, మనసుకు హత్తుకునేలా తెలియజేయాలి. దీంతోనే కొందరు మారొచ్చు.

# వయసు మందకొడి



వయసుతో పాటు కదలికలు, చురుకుదనం తగ్గటం వంటి మార్పులు సహజమే. అయినప్పటికీ ఇందుకు జబ్బులేవైనా కారణమవుతున్నాయేమో చూడటమూ ముఖ్యమే. ఉదాహరణకు- కొద్దికాలంలోనే మందగొడిగా తయారైనా, తీవ్రమవుతున్నా ఆలోచించాల్సిందే. వృద్ధాప్యం ముంచుకొస్తున్నకొద్దీ చురుకైన, సమన్వయంతో కూడిన కదలికల మీద చాలా అంశాలు ప్రభావం చూపుతాయి మరి.

వినికిడి, చూపు, స్పర్శ తగ్గటం: వినికిడి లోపం.. చూపు తగ్గటం, చుట్టుపక్కల దృశ్యాలు సరిగా కనిపించకపోవటం, లోతు తెలియక పోవటం.. చేతులు, పాదాల్లో స్పర్శజ్ఞానం తగ్గటం కదలికల మీద గణనీయమైన ప్రభావం చూపుతాయి.

నాడీ వ్యవస్థ మార్పులు: మెదడు, వెన్నెపాము.. స్పర్శ, చలన నాడులు మారటం మూలంగా విశదీకరణ వేగం నెమ్మదిస్తుంది. అడ్డంకులకు, ఆటంకాలకు ప్రతిస్పందించే సామర్థ్యం తగ్గుముఖం పడుతుంది.

కండర బలం, శక్తి, సాగే గుణం తగ్గటం: వృద్ధులు శరీర నియంత్రణ మీద పట్టు కోల్పోతుంటారు. అటక మీద వస్తువులను పెడుతున్నప్పుడు అవి చేతుల్లోంచి జారిపోవటమూ చూస్తుంటాం. దీనికి కారణం కండరాలు మునుపటిలా ఆయా పనులకు అనుగుణంగా సహకరించకపోవటమే.

తూలిపోవటం: శరీరం స్థిరంగా ఉండే ప్రక్రియ చాలా సున్నితమైంది. ఇందుకు లోపలి చెవి, మెదడులోని భాగాలు సహకరిస్తుంటాయి. వయసు మీద పడుతున్నప్పుడు ఇవి అంత సమర్థంగా పనిచెయ్యవు. దీంతో తూలిపోయే ముప్పు ఎక్కువ.

మందులు: కొన్నిరకాల యాంటీహిస్టమిన్లతో మగత రావటం, కొన్ని రక్తపోటు మందులతో తల తిప్పటం, తేలిపోవటం వంటివీ చురుకుదనం తగ్గేలా చేయొచ్చు.

ఏకాగ్రత కొరవడటం: దీని మూలంగా వస్తువులు జారిపోవటం, దేనికో ఒకదానికి ఢీకొనటం, కింద పడిపోవటం వంటి ఇబ్బందులు ఎదురవుతాయి.

జబ్బుల ప్రభావం: కీళ్లనొప్పి, మధుమేహం, పార్కిన్సన్స్ వంటి దీర్ఘకాల జబ్బులూ మందకొడితనం మరింత ఎక్కువయ్యేలా చేస్తాయి.


### జాగ్రత్తలు అవసరం

వయసుతో పాటు తలెత్తే ఇలాంటి మార్పుల్లో చాలావాటిని వెనక్కి తిప్పటం సాధ్యం కాదు. అయినప్పటికీ చురుకుదనం పెంచుకోవటానికి, గాయాలు కాకుండా చూసుకోవటానికి మార్గాలు లేకపోలేదు.

చేతి పట్టు బలాన్ని పెంచుకోవటానికి, చలన నైపుణ్యాలను మెరుగుపరచుకోవటానికి ప్రయత్నించాలి. టెన్నిస్ బంతిని రోజుకు రెండు, మూడు సార్లు నొక్కటం.. తరచూ వేళ్లను మృదువుగా సాగదీయటం.. చొక్కా గుండీలను పెట్టటం, తీయటం.. జిగ్సా పజిళ్లు పూరించటం వంటివి ఇందుకు తోడ్పడతాయి.

శారీరకంగా చురుకుగా ఉండాలి. క్రమం తప్పకుండా వ్యాయామం చేయాలి. వీటిల్లో శరీరాన్ని స్థిరంగా ఉంచటానికి తోడ్పడే యోగా వంటివీ ఉండేలా చూసుకోవాలి. వారానికి రెండు మూడు సార్లు రబ్బరు పట్టీలను లాగటం వంటివీ చేయాలి. ఇవి కండరాలు బలంగా ఉండటానికి తోడ్పడతాయి. గాఢ నిద్రకు ప్రాధాన్యమివ్వాలి. ఎందుకంటే కంటి నిండా నిద్ర పట్టకపోతే ఏకాగ్రత, స్థిరత్వం తగ్గుతాయి. దీంతో మందకొడితనం ఎక్కువయ్యే అవకాశముంది.

# కృతిశెట్టి కెరీర్ ని మార్చే రిలీజ్ లతో!





టాలీవుడ్ లో కృతిశెట్టి కెరీర్ ఎలా సాగిందన్నది చెప్పాల్సిన పనిలేదు. అమ్మడు అందం, అభినయంతో తిరుగులేని నాయికగా ఎదుగుతుందని భావించారు. కానీ సొగసరి కెరీర్ అందుకు భిన్నంగా సాగింది. తెలుగు అవకాశాలు తగ్గడంతో? తమిళ, మలయాళ చిత్రాలపై దృష్టి పెట్టింది. మాలీవుడ్ లో మాత్రం అమ్మడికి గ్రాండ్ లాంచింగ్ దక్కింది. గతేడాది రిలీజ్ అయిన %-%ఏఆర్ ఎమ్%-% తో మంచి విజయం అందుకుంది. ఆ సినిమా ఏకంగా అమ్మడిని 100 కోట్ల క్లబ్లో కూర్చోబెట్టింది. కానీ ఆ తర్వాత అక్కడే కొత్త అవకాశాలు అందుకోవడంలో మాత్రం వెనుకబడే ఉంది.

**హ్యాట్రిక్ స్టార్ సరసన!**

%-%ఏ ఆర్ ఎమ్%-% తర్వాత ఇంత వరకూ మళ్లీ మరో సినిమాకు సైన్ చేయలేదు. కోలీవుడ్ లో మాత్రం రెండు సినిమాలు చేస్తోంది. – కస్టడీ – తో తమిళ్ లో లాంచ్ అయినా? ఆశించిన ఫలితావ్వలేదు. దీంతో ఇదే ఏడాది – లవ్ ఇన్సురెన్స్ – చిత్రంతో ప్రేక్షకుల ముందుకు రావడానికి రెడీ అవుతుంది. ఇందులో ప్రదీప్ రంగనాద్ కు జోడీగా నటిస్తోంది. నయనతార గెస్ట్ అప్పిరియన్స్ ఇస్తుండగా విగ్నేష్ శివన్ దర్శకత్వం వహిస్తోన్న చిత్రమిది. ప్రస్తుతం ప్రదీప్ రంగనాధ్ పుల్ ఫామ్ లో ఉన్నాడు. ఇప్పటికే విజయాలతో హ్యాట్రిక్ నమోదు చేసాడు.

**సక్సెస్ అయితే కొత్త ఛాన్సులు:**

తమిళ నటుడైనా తెలుగులోనే యువ హీరోకి మంచి ఫాలోయింగ్ ఉంది. యూత్ పుల్ కాన్సెప్ట్ లతో యువతకు బాగా రీచ్ అయ్యాడు. దీంతో ఈ సినిమాపై బేబమ్మ కూడా చాలా ఆశలు పెట్టుకుంది. ఈ సినిమా అమ్మడికి రెండు భాషల్లోనూ కలిసొచ్చే చిత్రం. తెలుగులో హిట్ అందుకుని చాలా కాలమవుతుంది. ఇక్కడ మళ్లీ నటిగా బిజీ అవ్వాలని ఆశపడుతుంది. గత సినిమా ఫలితాలు ఎలా ఉన్నా? ఈ సినిమాతో ఎలాగైనా హిట్ అందుకుని బిజీ నాయికగా మారాలని చూస్తోంది. సక్సెస్ అయితే కోలీవుడ్ లోనూ అమ్మడికి మంచి ప్రోత్సాహం లభిస్తుంది.

**స్టార్ లీగ్ లో ఛాన్స్ ఉందా:**

ఈ సినిమాతో పాటు కార్తీ సరసన %-%వా వాత్తయార్%-% లోనటిస్తోంది. ఈసినిమాపై కూడా అంచనాలు భారీగా ఉన్నాయి. అమ్మడి కిట్టీలో ఇదో బిగ్ ప్రాజెక్ట్ గా చెప్పొచ్చు. ఈ సినిమా విజయం సాధిస్తే అక్కడ స్టార్ హీరోలకు జోడీగా ఛాన్స్ వచ్చే అవకాశం ఉంది. ఆ రకంగా ఈ చిత్రం కూడా అమ్మడికి అక్కడ కీలకమనే చెప్పాలి. %-%లవ్ ఇన్సురెన్స్ - కంపెనీ %-%వా వాత్తయార్%-% వచ్చే నెలలోనే ప్రేక్షకుల ముందుకొస్తున్నాయి. ఏడాది ముగింపు వేళ అమ్మడికి ఈ రెండు సిని మాలు ఏ మేర కలిసొస్తాయి? అన్నది చూడాలి. అలాగే %-%జెన్నీ%-% అనే మరో తమిళ చిత్రంలోనూ నటిస్తోంది. ఈ సినిమా షూటింగ్ దశలో ఉంది.



# ఈ సారైనా భాగ్యశ్రీ ఆశలు ఫలిస్తాయా?







రీసెంట్ టైమ్స్ లో తెలుగు తెరకు పరిచయమైన అందాల హీరోయిన్ల లిస్ట్ లో భాగ్యశ్రీ బోర్సే ముందుంటుంది. పాలరాతి బొమ్మలా ఉండే భాగ్యశ్రీ కలువల్లాంటి కళ్లతో ఎన్నో కబుర్లు చెప్పగలదు. భాగ్యశ్రీ ఎంతో గొప్ప అందగత్తె అనడంలో ఎలాంటి డౌట్ అక్కర్లేదు. రవితేజ హీరోగా వచ్చిన మిస్టర్ బచ్చన్ మూవీతో భాగ్యశ్రీ తెలుగు ప్రేక్షకులకు పరిచయమైన సంగతి తెలిసిందే.

**రెండు ఫ్లాపులొచ్చినా అవకాశాలు**

ఆ సినిమా ఫ్లాపైనా అందులో అమ్మడి అందం, అందాల ఆరబోత, డ్యాన్సులు భాగ్యశ్రీకి అవకాశాలను తెచ్చిపెట్టాయి. ఆ తర్వాత విజయ్ దేవరకొండతో చేసిన కింగ్‌డమ్ మూవీ కూడా భాగ్యశ్రీకి తన స్టార్‌డమ్ పెంచుకోవడానికి ఉపయోగపడలేదు. మొదటి రెండు సినిమాలూ ఫ్లాపైనా కానీ ఆమెకు అవకాశాలు మాత్రం ఆగిపోలేదు.

**నవంబర్ 14న కాంత**

దుల్కర్ సల్మాన్ తో ఓ సినిమా, రామ్ పోతినేనితో ఓ సినిమాను లైన్ లో పెట్టి ఇప్పుడు ఆ రెండు సినిమాలనూ ఒకే నెలలో ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతుంది భాగ్యశ్రీ. వాటిలో ముందుగా దుల్కర్ తో చేసిన కాంత నవంబర్ 14న రిలీజ్ కాబోతుంది. తెలుగు, తమిళ బైలింగ్యువల్ గా తెరకెక్కిన ఈ సినిమాలో భాగ్యశ్రీకి మంచి పాత్ర దక్కిందని ట్రైలర్ చూస్తుంటే అర్థమవుతుంది.

**కాంతతో భాగ్యశ్రీ కోలీవుడ్ ఎంట్రీ**

పైగా కాంత మూవీతోనే భాగ్యశ్రీ తమిళ ఆడియన్స్ కు పరిచయం కాబోతుంది. తమిళంలో తాను ఎంట్రీ ఇస్తున్న మొదటి సినిమా తనకు మంచి సక్సెస్ ను అందిస్తుందని కాంతపై భాగ్యశ్రీ ఎన్నో ఆశలు పెట్టుకుంది. వాస్తవానికి భాగ్యశ్రీ, కాంత ప్రాజెక్టుతోనే లాంచ్ అవాల్సిందని, అందరికంటే భాగ్యశ్రీని ముందుగా గుర్తించింది తామేనని మొన్న కాంత ఈవెంట్ లో రానా కూడా చెప్పారు. కానీ కొన్ని కారణాల వల్ల కాంత లేటవగా, మిగిలిన సినిమాలు ముందొచ్చాయి. ట్రైలర్ చూస్తుంటే కాంత సినిమాలో భాగ్యశ్రీకి చాలా మంచి పాత్ర దక్కినట్టే అనిపిస్తుంది. కాంతతో మొదటి హిట్ ను అందుకుని, ఆ తర్వాత నవంబర్ నెలాఖరుకి ఆంధ్రా కింగ్ తాలూకాతో మరో హిట్ ను ఖాతాలో వేసుకుని బ్యాక్ టూ బ్యాక్ సక్సెస్ లు అందుకోవాలని భాగ్యశ్రీ చాలా ఆశపడుతుంది. మరి అమ్మడి ఆశలు ఈసారైనా తీరుతాయో లేదో చూడాలి.